WWW.TELUGUJYOTHIDAILY.COM
www.epapertelugujyothidaily.com

PRGI NO TGTEL/25/A2223

# తెలుగు జ్యోతి

అనుక్షణం జనం కోసం
జాతీయ దినపత్రిక

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి: 02 | సంచిక: 48 | ఎడిటర్ : దువ్వల శేఖర్ యాదవ్ | సోమవారం 22 జూన్ 2026 | పేజీలు : 6 | వెల : 4-00

PUBLISHED FROM : HYDERABAD, CIRCULATED TO HYDERABAD, WARANGAL,NALGONDA, KHAMMAM,RANGAREDDY, KARIMNAGAR, AMARAVATI,KADAPA,SRIKAKULAM

## "నేనుసైతం" కార్యక్రమంలో భాగంగా ప్రజల భాగస్వామ్యంతో సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలి

గంజాయి,అసాంఘిక కార్యకలాపాలపై కఠిన నిఘా కొనసాగించాలి

గంభిరావుపేట పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**రాజన్న సిరిసిల్ల :** జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు పోలీస్ స్టేషన్ల పనితీరును మరింత మెరుగుపరిచే దిశగా శనివారం గంభిరావుపేట పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేసుల పురోగతి, పెండింగ్ దర్యాప్తులు, స్టేషన్ రికార్డులు, సిబ్బంది హాజరు, రౌడీషీటర్లు మరియు నేరస్తులపై నిఘా అంశాలను సమీక్షించి, ప్రజలకు అందిస్తున్న సేవలపై ఆరా తీశారు.

## సూర్య బ్రో తగ్గడు

# వాన దేవుడు కరుణించడు


*తెలంగాణలోని 25 జిల్లాల పరిధిలోని 290 మండలాల్లో వడగాలులు వీస్తున్నాయి. వాటిలో 194 మండలాల్లో తీవ్రమైన వేడిగాలులు నమోదయ్యాయి. కుమురం భీం ఆసిఫాబాద్, నిజామాబాద్, పెద్దపల్లి, కరీంనగర్ జిల్లాల్లోని మూడొంతుల మండలాల్లో దీని ప్రభావం కనిపించింది. నిజానికి తెలంగాణలోని అన్ని జిల్లాల్లో ఈ సమయానికి ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల సెల్సియస్ కంటే తక్కువగానే నమోదు కావాలి.*

- ఉక్కపోతతో జనం ఉక్కిరిబిక్కిరి
- ఈ నెల 11 నుంచి స్థిరంగా ఉన్న రుతుపవనాలు
- ఉత్తర తెలంగాణలోని పలు జిల్లాల్లో నమోదవుతున్న భారీ ఉష్ణోగ్రతలు
- 23 మండలాల్లో 40.4 నుంచి 43.5 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు
- ఉరుములు మెరుపులతో కూడిన జల్లులు



హైదరాబాద్

ఓ వైపు రాష్ట్రంలో రుతుపవనాలు విస్తరిస్తుంటే, మరోవైపు వడగాలుల తీవ్రత ఏమాత్రం తగ్గడం లేదు. పైపెచ్చు రోజురోజుకూ పెరుగుతుండటంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లోని ప్రజలు ఉక్కపోతను ఎదుర్కొంటున్నారు. తెలంగాణలోని 25 జిల్లాల పరిధిలోని 290 మండలాల్లో వడగాలులు వీస్తున్నాయి. వాటిలో 194 మండలాల్లో తీవ్రమైన వేడిగాలులు నమోదయ్యాయి. కుమురం భీం ఆసిఫాబాద్, నిజామాబాద్, పెద్దపల్లి, కరీంనగర్ జిల్లాల్లోని మూడొంతుల మండలాల్లో దీని ప్రభావం కనిపించింది. నిజానికి తెలంగాణలోని అన్ని జిల్లాల్లో ఈ సమయానికి ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల సెల్సియస్ కంటే తక్కువగానే నమోదు కావాలి. అయితే అందుకు భిన్నంగా ఈ సంవత్సరం అంతకంతకూ ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయి. ముఖ్యంగా ఉత్తర తెలంగాణలోని జిల్లాల్లో - మిగతా3లో



## ప్రపంచ శాంతికి యోగా మార్గం చూపుతుంది

- అన్ని వయసుల వారు ఆచరించాలి
- అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొన్న ప్రధాని మోదీ
- కోల్‌కతాలోని రెడ్ రోడ్‌లో 35 వేల మందితో యోగాసనాలు
- ఆరోగ్యకరమైన వృద్ధాప్యానికి యోగాను జీవితంలో భాగం చేసుకోవాలని పిలుపు



## ఒలింపిక్సే లక్ష్యంగా తెలంగాణలో స్పోర్ట్స్ యూనివర్సిటీ

- భవిష్యత్తులో ఒలింపిక్స్ బరిలో తెలంగాణ క్రీడాకారులు పతకాలు సాధించేలా, అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన సరికొత్త 'స్పోర్ట్స్ యూనివర్సిటీ'ని త్వరలోనే ఏర్పాటు చేయబోతున్నాం
- రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి, క్రీడాకారుల ఉజ్వల భవిష్యత్తుకు ఈ లీగ్ ఒక బలమైన పునాది కాబోతోంది
- రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

## పాత చిరునామాలోనే ఎన్యూమరేషన్ ఫారం

- బీఎల్‌వో ఇంటికి రాకుంటే ఫోన్ చేయాల్సిందే
- బీఎల్‌వో ఇంటికి రాకుంటే 1950 టోల్‌ఫ్రీ నంబరుకు ఫోన్ చేయవచ్చు
- చిరునామా ఎక్కడ ఉంటే అక్కడే బీఎల్‌వోలు ఎన్యూమరేషన్ పత్రం అందిస్తారు
- 'సర్'పై రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి



హైదరాబాద్

ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్-సర్) అంటే ఓటర్ల జాబితాను శుద్ధి చేయడమేనని తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈవో సుదర్శన్ రెడ్డి అన్నారు. అనర్హులు తొలగిపోయి చివరగా అర్హులే మిగులుతారన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారమే ఈ ప్రక్రియ కచ్చితంగా కొనసాగుతుందని తేల్చి చెప్పారు. ఈ సర్వేలో బూత్ లెవల్ ఆఫీసర్లదే కీలక పాత్ర అని వెల్లడించారు. పౌరులకు ఓటరు జాబితాలోని అడ్రస్ ఎక్కడ ఉంటే అక్కడే బీఎల్‌వోలు ఎన్యూమరేషన్ లెటర్ అందిస్తారని తెలిపారు. తెలంగాణలో 70 శాతం మ్యాపింగ్ పూర్తయిందని మేడ్చల్-మల్కాజిగిరి, హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాల్లో తక్కువ శాతం జరిగిందని చీఫ్ ఎలక్టోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు. - మిగతా3లో



## ప్రశాంతంగా పూర్తైన నీట్-యూజీ రీఎగ్జామ్

- 20 లక్షలకుపైగా అభ్యర్థులు హాజరు
- దేశవ్యాప్తంగా 551 నగరాల్లో 5,440 కేంద్రాల్లో నీట్ పరీక్ష
- విదేశాల్లోని 14 సెంటర్లలో పరీక్ష నిర్వహణ

## నేవీ అమ్ములపొదిలో కొత్త అస్త్రాలు

- ఐఎన్ఎస్ దునగిరి, సంశోధక్, అగ్రయ్ శక్తిసామర్థ్యాలు ఇవే!
- భారత నావికాదళ సరికొత్త యుద్ధనౌకలు
- ఐఎన్ఎస్ దునగిరి, సంశోధక్, అగ్రయ్ పూర్తి వివరాలు మీ కోసం!



## వీబీ జీ రామ్ జీ చట్టాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలి

- గ్రామీణ పేదలకు కల్పించిన హక్కులను క్రమంగా నిర్వీర్యం చేసి, రాష్ట్రాల అధికారాలను హరించేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రపూరితంగా ఈ కొత్త చట్టాన్ని తీసుకువస్తోంది
- "ఉపాధి హామీ చట్టం కేవలం ఒక పథకం కాదు.. అది గ్రామీణ భారతదేశానికి ఆర్థిక భరోసా కల్పించిన సామాజిక విప్లవం
- రైతులు, కూలీలు, మహిళలు, స్వయం సహాయక సంఘాల సభ్యుల జీవితాలతో ఆటలాడటమే"

హైదరాబాద్

కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన వీబీ-జీ రామ్-జీ చట్టం దేశంలోని కోట్లాది గ్రామీణ పేదల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం చూపే ప్రమాదకరమైన చట్టమని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. ఈ అంశంపై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉపసంఘం మొదటి సమావేశం ఇవాళ (ఆదివారం) డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఉపసంఘం చైర్మన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. మంత్రివర్గ ఉపసంఘ సభ్యులు తుమ్మల నాగేశ్వరరావు, సీతక్క, గడ్డం వినోద్‌లు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ సమావేశంలో పాల్గొన్నారు. పంచాయతీ రాజ్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దానకిశోర్, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టం ద్వారా - మిగతా3లో



# ప్రపంచ శాంతికి యోగా మార్గం చూపుతుంది

యోగా ప్రపంచంలోనే అతిపెద్ద సామూహిక ఉత్సవంగా మారిందని ప్రధాని నరేంద్రమోదీ తెలిపారు. ఏడాదిలో సుదీర్ఘమైన రోజు అయినందునే జూన్ 21న ప్రపంచ యోగాదినోత్సవంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. యోగాను కేవలం కొన్ని ప్రత్యేక సందర్భాలకే పరిమితం చేయకుండా జీవితంలో భాగంగా మార్చుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా కోల్‌కతాలోని రెడ్ రోడ్ వేదికగా జరుగుతున్న కార్యక్రమంలో ప్రధాని మోదీ పాల్గొన్నారు. యోగా కేవలం వ్యక్తిగత ఆరోగ్యానికే పరిమితం కాదని, ప్రపంచ శాంతికి కూడా మార్గం చూపగలదని, అన్ని వయసుల వారు యోగాను ఆచరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. 'జూన్ 21 భూమిపై కొంతభాగంలో ఏడాదిలోనే సుదీర్ఘమైనరోజు. అంతర్జాతీయ యోగా దినోత్సవం కారణంగా ఈ రోజు విశ్వంలోనే అతిపెద్ద సామూహిక కార్యక్రమంగా నిలుస్తోంది. విశ్వంలోని వేర్వేరు భాగాల్లో యోగాకు సంబంధించి ఒకదానిని మించి మరొకటి అనే విధంగా అద్భుతచిత్రాలు వస్తున్నాయి. దేశంలో హిమాలయాల నుంచి హిందూ మహాసముద్రం వరకు, తూర్పున బంగాల్ నుంచి పశ్చిమాన సౌరాష్ట్ర వరకు దేశమంతా యోగాశక్తితో చైతన్యవంతంగా కనిపిస్తోంది. యోగాను కేవలం ప్రత్యేక సందర్భాలకు మాత్రమే పరిమితం చేయకుండా ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో భాగంగా మార్చుకోవాలి. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా జీవనశైలి వ్యాధులు, మానసిక ఒత్తిడి, అంటురాని వ్యాధులు పెరుగుతున్న నేపథ్యంలో యోగ ఆరోగ్యకరమైన జీవనానికి మార్గదర్శకంగా నిలుస్తోంది' అని మోదీ పేర్కొన్నారు.



'70 ఏళ్లలోనూ ఆరోగ్యంగా ఉండాలి'

"ఆరోగ్యకరమైన వృద్ధాప్యం కోసం యోగా అంటే వయస్సు పైబడినా సామర్థ్యం తగ్గకూడదు. యోగా మన జీవితం నిరంతర వృద్ధి చెందేలా చేస్తుంది. 20 ఏళ్ల వయసులో ఉన్నదానికంటే 40 ఏళ్లలో మరింత శరీర సౌలభ్యాన్ని కలిగి ఉండాలి. 30 ఏళ్ల వయసుతో పోలిస్తే 50 ఏళ్లలో మరింత ఉత్సాహంగా ఉండాలి. 50ఏళ్లలో కంటే 70ఏళ్ల వయసులో మరింత రోగ నిరోధకత కలిగి ఉండాలి. అందుకు యోగా సహాయపడుతుంది. మన శరీరాన్ని అనువుగా, మన శక్తిస్థాయిలు అధికంగా ఉండేందుకు యోగా సాయపడుతుంది. అలాగే ప్రశాంతమైన, ఒత్తిడి లేని జీవితం గడపడానికి కూడా సాయపడుతుంది. జీవనశైలి వల్ల వచ్చేరోగాలను దూరం చేస్తుంది. అంతేకాకుండా జీవితకాలం నిత్య విద్యార్థిగా ఉండాలని యోగా బోధిస్తుంది. మన గురించి మనం ఎంత ఎక్కువ తెలుసుకుంటే మనల్ని మనం అంత మెరుగ్గా మలుచుకోగలం. అందుకే ఆరోగ్యకరమైన వృద్ధాప్యమనే యోగా థీమ్ కేవలం వయసు పైబడినవారికే కాదు. అన్ని వయసుల వారికీ సంబంధించినదని భావించాలి." ఈ కార్యక్రమంలో బంగాల్ గవర్నర్ ఆర్?ఎన్? రవి, ముఖ్యమంత్రి సువేందు అధికారి, ఆయుష్ శాఖ మంత్రి ప్రతాప్‌రావు జాదవ్ తదితరులు పాల్గొన్నారు. వేలాది మంది యోగా సాధకులతో కలిసి ప్రధాని మోదీ ఉత్సాహంగా యోగాసనాలు వేశారు. వృద్ధాప్యంలోనూ ఆరోగ్యంగా ఉండాలనే థీమ్‌తో ఈ ఏడాది అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహిస్తున్నట్లు మోదీ తెలిపారు.

### ప్రపంచవ్యాప్తంగా 2,500 ప్రాంతాల్లో వేడుకలు

ఈ ఏడాది అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ప్రపంచవ్యాప్తంగా దాదాపు 2,500 ప్రాంతాల్లో నిర్వహిస్తున్నారు. 210కు పైగా భారత రాయబార కార్యాలయాలు, దౌత్య మిషన్లు కూడా ఈ కార్యక్రమాల్లో పాల్గొంటున్నాయి. ఆరోగ్యం, సామరస్యం, సమష్టి సంక్షేమానికి యోగ ఒక ప్రపంచ ఉద్యమంగా మారిందని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. ప్రపంచ జనాభాలో వృద్ధుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో ఆరోగ్యవంతమైన, చురుకైన జీవనశైలిపై అవగాహన పెంచడంలో యోగా కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొంది.

### యోగా దినోత్సవానికి ప్రపంచ గుర్తింపు

ప్రధాని నరేంద్ర మోదీ 2014లో ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రకటించాలని ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనకు 175 దేశాలు మద్దతు తెలిపాయి. అనంతరం 2015 జూన్ 21న తొలి అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించబడింది. అప్పటి నుంచి యోగ ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్యం, మానసిక ప్రశాంతత, సమగ్ర జీవనానికి ప్రతీకగా మారి కోట్లాది మందిని ఒకే తాటిపైకి తీసుకొస్తోంది.

# ప్రశాంతంగా పూర్తైన నీట్-యూజీ రీఎగ్జామ్

ఆదివారం దేశవ్యాప్తంగా నిర్వహించిన నీట్ 2026 రీ-ఎగ్జామ్ విజయవంతంగా ముగిసిందని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) అధికారికంగా ప్రకటించింది. మన దేశంలోని 5,440 కేంద్రాలతో పాటు, విదేశాల్లోని 14 కేంద్రాల్లో ఈ పరీక్షను నిర్వహించారు. హిందీ, ఇంగ్లీష్?తోపాటు మొత్తం 13 భాషల్లో ఈ పరీక్ష జరిగిందని ఎన్‌టీఏ పేర్కొంది. దేశవ్యాప్తంగా పలు ప్రభుత్వ సంస్థలు, విద్యాసంస్థలు, సిబ్బంది సమన్వయంతో చేసిన కృషి వల్లే ఈ పరీక్షను విజయవంతంగా నిర్వహించగలిగామని ఎన్‌టీఏ తెలిపింది. ఈ పరీక్షలో 10వేల మందికిపైగా దివ్యాంగులైన అభ్యర్థుల కోసం విస్తృతమైన ఏర్పాట్లు చేశామంది. అలాగే తీవ్రమైన అనారోగ్య సమస్యలు ఉన్న సుమారు 81 మంది అభ్యర్థుల కోసం ప్రత్యేక నిబంధనలు అమలు చేసినట్లు వెల్లడించింది. వీరిలో రోడ్డు ప్రమాదం నుంచి కోలుకుంటున్న ఒక విద్యార్థి, అలాగే కీమోథెరపీ చికిత్స పొందుతున్న మరొక విద్యార్థి కూడా పరీక్షకు హాజరయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నట్లు పేర్కొంది.

### భారీ భద్రత ఏర్పాట్లు

పరీక్షను పారదర్శకతను పెంచేందుకు, భద్రతను కట్టుదిట్టం చేసేందుకు ఆధార్ ఆధారిత బయోమెట్రిక్, ముఖ గుర్తింపు విధానాన్ని ఉపయోగించారు. పరీక్ష కేంద్రాల వద్ద సీసీటీవీ మానిటరింగ్, సిగ్నల్ జామర్లు, రాష్ట్ర పోలీసుల సహకారంతో రెండు అంచెల తనిఖీలను అమలు చేశారు. సీసీటీవీ విజువల్స్‌ను నిరంతరం పర్యవేక్షించేందుకు ఎన్‌టీఏ ప్రధాన కార్యాలయం, విద్యామంత్రిత్వశాఖ, ఉన్నత విద్యాశాఖ పరిధిలోని 34 కేంద్ర విద్యా సంస్థలు, అలాగే అన్ని రాష్ట్రాలు, జిల్లా కలెక్టరేట్లలో 'కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్లు' ఏర్పాటు చేశారు.

### 20 లక్షలకు పైగా హాజరు

నీట్ పేపర్ లీక్ తర్వాత రీ-ఎగ్జామ్‌ను కేవలం 37 రోజుల వ్యవధిలోనే ప్లాన్ చేసి నిర్వహించారు. ఇందుకోసం దేశవ్యాప్తంగా పోలీసులు, అబ్జర్వర్లు, పరీక్ష సిబ్బందితో కలిపి దాదాపు 7 లక్షల మంది అధికారులను రంగంలోకి దించినట్లు ఏజెన్సీ వెల్లడించింది. దాదాపు 20 లక్షలకు పైగా అభ్యర్థులు ఈ పరీక్షకు హాజరయ్యారని పేర్కొంది. సాధారణ అభ్యర్థులకు మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5.15గంటల వరకు పరీక్ష జరగ్గా దివ్యాంగులకు సాయంత్రం 6.20గంటల వరకు పరీక్ష నిర్వహించామని తెలిపింది.



### ఫిజిక్స్ పేపర్ టఫ్‌గా ఉంది!

కాగా, నీట్ రీ-ఎగ్జామ్‌పై అభ్యర్థుల నుంచి భిన్నమైన స్పందనలు వచ్చాయి. ఓవరాల్‌గా ప్రశ్నాపత్రం సాధారణంగానే ఉందని చాలా మంది విద్యార్థులు తెలిపారు. అయితే గత పరీక్షతో పోలిస్తే, ఈసారి ఫిజిక్స్ సెక్షన్ చాలా కఠినంగా ఉందని మరికొందరు విద్యార్థులు పేర్కొన్నారు. "పరీక్ష సాధారణంగానే ఉంది. కాకపోతే ఫిజిక్స్ పేపర్ కాస్త లెంగ్తీగా ఉంది. గతంలో కంటే కొంచం కఠినంగా అనిపించింది. అయితే బయాలజీ బాగుంది. కెమిస్ట్రీ ప్రశ్నలు సాధారణంగానే ఉన్నాయి" అని చాలా మంది చెప్పారు. మరొక అభ్యర్థి మాట్లాడుతూ, "గత పరీక్ష కంటే ఇది కొంచెం కష్టంగా అనిపించింది. ఇది నా మొదటి ప్రయత్నం. నాకు దాదాపు 500 మార్కులు వచ్చే అవకాశం ఉంది. పరీక్ష కేంద్రం లోపల ఏర్పాట్లు అన్నీ బాగున్నాయి" అని చెప్పాడు.

### పేపర్ లీక్ వివాదం

మే 3న నిర్వహించిన నీట్-యూజీ పరీక్ష పేపర్ లీకైంది. దీంతో చీూా ఆ పరీక్షను రద్దు చేసి ఇవాళ మళ్లీ నిర్వహించింది. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని పరీక్ష సజావుగా సాగేందుకు జాతీయ పరీక్షల సంస్థ-ఎన్?టీఏ భారీ ఏర్పాట్లు చేసింది. 1.38 లక్షలకుపైగా సీసీ కెమెరాలు, 51వేలకుపైగా జామర్లను ఏర్పాటు చేసింది. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ దిల్లీ ఓఖ్లాలోని ఎన్?టీఏ ప్రధాన కార్యాలయంలో ఉండి పరీక్ష నిర్వహణపై నిరంతరం సమీక్ష జరిపారు. కోల్‌కతా నుంచి దిల్లీ ఐజీఐ విమానాశ్రయానికి మధ్యాహ్నం ఒంటి గంటకు వచ్చిన ప్రధాని మోదీ తన వల్ల నీట్ రాసే విద్యార్థులకు ఇబ్బంది కలగకూడదని నేరుగా ఇంటికి వెళ్లకుండా చాలా సమయం విమానాశ్రయంలోనే ఉండిపోయారు. కాగా ఈ కేసును దర్యాప్తు చేస్తున్న సీబీఐ, ఇప్పటికే పలువురు నిందితులను అరెస్ట్ చేసింది.

## తమిళనాడులో ఘోర ప్రమాదం...

## అమ్మోనియా వాయువు లీకై ఏడుగురి మృతి

**తమిళనాడు సీఫుడ్ కంపెనీలో అమోనియా గ్యాస్ లీక్**

**ఈ దుర్ఘటనలో ఏడుగురు కార్మికుల మృతి**

**74 మందికి పైగా తీవ్ర అస్వస్థత, పలువురి పరిస్థితి విషమం**

**యూనిట్‌లో వాల్వ్ ఫెయిల్ కావడం వల్లే ప్రమాదం**

**ఘటనపై పూర్తిస్థాయి విచారణకు జిల్లా కలెక్టర్ ఆదేశం**

తమిళనాడులో ఘోర పారిశ్రామిక ప్రమాదం చోటుచేసుకుంది. తిరువళ్లూరు జిల్లాలోని ఓ ప్రైవేట్ సీఫుడ్ ప్రాసెసింగ్ కంపెనీలో అమోనియా గ్యాస్ లీక్ కావడంతో ఏడుగురు కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో ఆరుగురు మహిళలు ఉన్నారు. ఈ దుర్ఘటనలో మరో 74 మందికి పైగా తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వారిని సమీప ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. వివరాల్లోకి వెళితే, తిరువళ్లూరు జిల్లా పెరియపాళయం సమీపంలోని కన్నిగైపెట్టై గ్రామంలో ఉన్న రొయ్యల ప్రాసెసింగ్ కంపెనీలో ఈ ప్రమాదం జరిగింది. ఫ్యాక్టరీలో అమోనియా గ్యాస్ ఒక్కసారిగా లీక్ కావడంతో అక్కడ పనిచేస్తున్న కార్మికులు ఊపిరాడక కుప్పకూలిపోయారు. బాధితుల్లో ఎక్కువ మంది ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చిన వారేనని తెలుస్తోంది. వీరిలో చాలా మంది 24-25 ఏళ్ల వయసున్న యువతులే ఉన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే బాధితులను సమీపంలోని వేల్స్, వెంకటేశ్వర ఆసుపత్రులకు తరలించారు. వీరిలో 9 మంది పరిస్థితి విషమంగా ఉండటంతో, మెరుగైన చికిత్స కోసం చెన్నైలోని స్టాన్లీ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం 11 మంది వెంటిలేటర్లపై ఉన్నారని, మరికొందరికి ఇంట్యూబేషన్ చేశామని వైద్యులు తెలిపారు. కోల్డ్ స్టోరేజ్ యూనిట్‌లోని వాల్వ్ ఫెయిల్ కావడం వల్లే గ్యాస్ లీక్ అయినట్లు ప్రాథమికంగా గుర్తించారు. సమాచారం అందుకున్న తిరువళ్లూరు జిల్లా కలెక్టర్ ఎస్. కవిత ఘటనా స్థలాన్ని, ఆసుపత్రులను సందర్శించారు. ప్రమాదానికి గల కారణాలపై, కంపెనీలో భద్రతా లోపాలపై పూర్తిస్థాయి విచారణకు ఆదేశించినట్లు ఆమె వెల్లడించారు.

## 'నిరసన మాత్రమే చట్టవిరుద్ధమెందుకు అవుతుంది'

విద్యార్థుల బలవన్మరణాలపై ఎవరూ బాధ్యత వహించకపోతే, నిరసనను మాత్రమే చట్టవిరుద్ధమని ఎలా చెబుతారని కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్కే ప్రశ్నించారు. దిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) చేపట్టిన నిరసన ఆదివారం రెండో రోజుకు చేరగా, పోలీసుల ప్రకటనపై స్పందిస్తూ ఆయన పలు ప్రశ్నలు లేవనెత్తారు. విద్యార్థుల మరణాలు, పరీక్షల అవకతవకలపై తీవ్ర ఆందోళనలు ఉన్నప్పటికీ సంబంధిత మంత్రి పదవిలో కొనసాగడానికి ఏ నిబంధనలు అనుమతిస్తున్నాయో ప్రభుత్వం స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. అయితే నిరసనకు ఇచ్చిన అనుమతి గడువు ముగిసిందని, సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం ప్రస్తుతం ధర్నా చట్టవిరుద్ధంగా పరిగణిస్తామని దిల్లీ పోలీసులు పలుమార్లు ప్రకటించారు. అయినప్పటికీ నిరసనకారులు అక్కడి నుంచి వెళ్లేందుకు నిరాకరించారు. దీంతో పోలీసులను విద్యార్థుల బలవన్మరణాలపై ఎవరూ బాధ్యత వహించకపోతే, నిరసనను మాత్రమే ఎలా చట్టవిరుద్ధమని అభిజిత్ దీప్కే ప్రశ్నించారు. పరీక్షల నిర్వహణలో అవకతవకలు, ప్రశ్నాపత్రాల లీకేజీలు, విద్యార్థుల బలవన్మరణాలు వంటి అంశాలపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని మరోసారి డిమాండ్ చేశారు. సామాజిక మాధ్యమాల్లో ప్రారంభమైన ఉద్యమం ఇప్పుడు సామాజిక ఉద్యమంగా మారిందని అన్నారు. దేశంలోని పలు రాష్ట్రాల నుంచి విద్యార్థులు, యువకులు, ఉద్యమానికి మద్దతు తెలిపే ప్రజలు దిల్లీకి చేరుకుని తమ సంఘీభావాన్ని ప్రకటిస్తున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. పరిపాలనా యంత్రాంగం నిరసనను విరమించుకోవాలని సూచించినప్పటికీ, నిరసనకారులు వెనక్కి తగ్గకుండా నినాదాలు చేస్తూ ఆందోళన కొనసాగిస్తున్నారు. విద్యా వ్యవస్థలో చోటుచేసుకున్న వైఫల్యాలకు బాధ్యులపై చర్యలు తీసుకునే వరకు ఉద్యమం కొనసాగుతుందని వారు స్పష్టం చేశారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసే వరకు తమ ఆందోళన ఆగదని సీజేపీ నాయకులు చెప్పారు.

### ప్రజాస్వామ్య పద్ధతుల్లోనే పోరాటం

శనివారం నిరసనను అనుమతి గడువు తర్వాత కొనసాగించేందుకు పోలీసులు అనుమతించకపోవడంతో అభిజిత్ దీప్కే తన మద్దతుదారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేసే వరకు తాను జంతర్‌మంతర్‌ను విడిచిపెట్టబోనని ప్రకటించారు. తమ ఆందోళన పూర్తిగా శాంతియుతంగా కొనసాగుతోందని, ప్రజాస్వామ్య పద్ధతుల్లోనే పోరాటం సాగిస్తామని చెప్పారు. శాంతియుత నిరసన చేపట్టడం రాజ్యాంగబద్ధమైన హక్కు అని దీప్కే పేర్కొన్నారు. ప్రతిసారి అనుమతులు తీసుకోవాలని నిబంధనలు విధించడం ప్రజాస్వామ్య స్వేచ్ఛలను పరిమితం చేయడమేనని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ ఉద్యమం ఏ ఒక్క సంస్థకో, రాజకీయ పార్టీకో సంబంధించినది కాదని, విద్యార్థుల భవిష్యత్తు కోసం, రాజ్యాంగ విలువల పరిరక్షణ కోసం సాగుతున్న ప్రజా ఉద్యమమని వివరించారు. పోలీసు సిబ్బందిని ఉద్దేశించి కూడా అభీతే దీప్కే వ్యాఖ్యలు చేశారు. ఆ అంశాన్ని కేవలం శాంతిభద్రతల సమస్యగా కాకుండా, విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన అంశంగా చూడాలని ఆయన కోరారు. విద్యా రంగంలో సంస్కరణలు అవసరమని, విద్యార్థులు వ్యక్తం చేస్తున్న ఆందోళనలు సమంజసమేనని చాలా మంది పోలీసు సిబ్బంది వ్యక్తిగతంగా అంగీకరిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. తమ ఉద్యమానికి ప్రధాన లక్ష్యం విద్యాశాఖ మంత్రిపై బాధ్యత నిర్ధరించి, ఆయన రాజీనామా చేయించడం మాత్రమేనని మరోసారి స్పష్టం చేశారు.

# నేవీ అమ్ములపొదిలో కొత్త అస్త్రాలు

స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేసిన మూడు అత్యంత శక్తివంతమైన నౌకలు ఆదివారం భారత నౌకాదళం అమ్ములపొదిలో చేరాయి. దీనితో మన నౌకాదళం శక్తిసామర్థ్యాలు మరింత ఇనుమడించాయి. ఐఎన్ఎస్ దునగిరి, ఐఎన్ఎస్ సంశోధక్, ఐఎన్ఎస్ అగ్రయ్ అనే మూడు నౌకలు 75 శాతానికి పైగా స్వదేశీ తయారీ పరికరాలతో రూపొందాయి. ఈ మూడు ఆధునిక నౌకల్లో, దేని ప్రత్యేకత దానిదే. నీటిపైనే కాదు, సముద్రపు అడుగున కూడా శత్రుభీకరంగా విరుచుకుపడే సామర్థ్యం ఐఎన్ఎస్ దునగిరి, ఐఎన్ఎస్ అగ్రయ్‌కు ఉంది. ఇక 'సముద్ర సర్వే మిషన్' కోసం సంశోధక్ రూపుదిద్దుకుంది. ఇప్పుడు వీటి గురించి పూర్తి వివరాలు తెలుసుకుందాం.

### 1. ఐఎన్ఎస్ దునగిరి ప్రత్యేకతలు ఇవే

ఇండియన్ నేవీ చేపట్టిన 'ప్రాజెక్టు 17ఏ' అనే ప్రోగ్రామ్‌లో భాగంగా తయారు చేసిన ఐదో నౌక 'ఐఎన్ఎస్ దునగిరి'. ఇది శత్రువుల రాడార్లకు చిక్కకుండా(స్టెల్త్) దాడి చేయగల ఆధునిక యుద్ధనౌక. దీనిని ఇండియన్ నేవీకి చెందిన ఒక 'వార్‌షిప్ డిజైన్ బ్యూరో' డిజైన్ చేయగా, కోల్‌కతాలోని 'గార్డెన్ రీచ్ షిప్‌బిల్డర్స్' నిర్మించింది. ఉత్తరాఖండ్‌లోని 'దునగిరి' అనే హిమాలయ పర్వతం పేరు దీనికి పెట్టారు. గతంలో 30 ఏళ్లకు పైగా నేవీలో పనిచేసి రిటైర్ అయిన పాత 'ఐఎన్ఎస్ దునగిరి' నౌక జ్ఞాపకార్థం దీనికి ఆ పేరు ఇచ్చారు.

### 'ప్రాజెక్టు 17ఏ'లో భాగంగా

గతంలో ఉన్న 'శివాలిక్' రకం యుద్ధనౌకల కంటే మెరుగైన వాటిని తయారు చేయడం కోసం 'ప్రాజెక్టు 17ఏ'ను ప్రారంభించారు. పాతతరం నౌకల స్థానంలో, హిందూ మహాసముద్రంలో అన్ని రకాల పనులు చేయగల కొత్త నౌకలను తీసుకురావాలనే ఆశయంతో ఇండియన్ నేవీ ఈ ప్రాజెక్టును చేపట్టింది. ఈ ప్రాజెక్టు కింద నిర్మించిన ఐఎన్ఎస్ దునగిరి నౌక శత్రువుల కంటికి కనపడకుండా దాడులు చేయగలదు. దీనిలో అత్యాధునిక సెన్సార్లు, ఆటోమేటిక్స్ సిస్టమ్స్, శక్తిమంతమైన ఆయుధాలు ఉన్నాయి. అందువల్ల ఈ నౌక ఒకే సమయంలో శత్రు విమానాలను, ఓడలను, జలాంతర్గాములను ఎదుర్కొంటూనే, చాలా దూరంలో ఉన్న లక్ష్యాలను కూడా ఛేదించగలదు. ఈ ఐఎన్ఎస్ దునగిరి దాదాపు 149 మీటర్ల పొడవు ఉంటుంది. సుమారు 6,600 టన్నుల బరువు మోయగలదు. దీనికి శత్రువుల కంట పడకుండా తప్పించుకునే టెక్నాలజీతోపాటు. ఇందులో ఒక అద్భుతమైన 'కాంబాట్ మేనేజ్?మెంట్? సిస్టమ్' ఉంది. దీని సాయంతో చుట్టుపక్కల ఎటువైపు నుంచి ముప్పు వచ్చినా, వెంటనే గుర్తించి దాన్ని నాశనం చేయవచ్చు. అంతేకాదు దీనిలో అధునిక రాడార్లు, నీటి లోపల వెతికే సెన్సార్లు, బ్రహ్మోస్ సూపర్ ఫాస్ట్ క్షిపణులు, గాల్లోకి దూసుకెళ్లే మిస్సైళ్లు, టార్పెడోలు (నీటిలో ప్రయోగించే బాంబులు), పెద్ద నేవల్ గన్స్ ఉన్నాయి. వీటి ద్వారా శత్రువుల ఓడలను, జలాంతర్గాములను, విమానాలను సులువుగా కూల్చేయగలదు.

### ఐఎన్ఎస్ దునగిరిలో వాడిన టెక్నాలజీ ఏమిటి?

పాత ఓడలతో పోలిస్తే ఇందులో చాలా వరకు పనులు ఆటోమేటిక్‌గా జరుగుతాయి. దీని కోసం 'ఇంటిగ్రేటెడ్ ప్లాట్‌ఫారమ్ మేనేజ్‌మెం ట్ సిస్టమ్'ను వాడుతున్నారు. దీని వల్ల ఓడలోని ముఖ్యమైన భాగాలను ఒకే చోట కూర్చొని కంప్యూటర్ల ద్వారా సిబ్బంది ఆపరేట్ చేయవచ్చు. ఇది డీజిల్?, గ్యాస్? రెండింటితోనూ నడుస్తుంది. కమాండర్లు తమ అవసరాన్ని బట్టి తక్కువ ఇంధనంతో నడపడానికి లేదా చాలా వేగంగా దూసుకుపోవడానికి ఇది ఉపయోగపడుతుంది.

### ఆ హెలికాప్టర్లు ఏం చేస్తాయి?

ఈ ఎన్ఐఎస్ దునగిరి నౌకపై నుంచి హెలికాప్టర్లను కూడా నడపవచ్చు. ఈ హెలికాప్టర్లు సముద్రంలో నిఘా పెట్టడానికి, శత్రువులను వేటాడడానికి, ప్రమాదంలో ఉన్నవారిని రక్షించడానికి పనికివస్తాయి. కనకు ఈ నౌక మన నేవీలోకి రావడం వల్ల ఆరేబియా సముద్రం నుంచి పసిఫిక్? మహాసముద్రం వరకు మనం గట్టి నిఘా పెట్టవచ్చు. మన తీరప్రాంతాలను సురక్షితం చేసుకోవచ్చు. హిందూ మహాసముద్రంలో చైనా లాంటి ఇతర దేశాల నావికాదళాల కదలికలు పెరుగుతున్న సమయంలో ఈ ఐఎన్ఎస్ దునగిరి సేవలు మనకు ఎంతో అవసరం అని చెప్పకతప్పదు.

### 2. ఐఎస్ఎస్ సంశోధక్ ప్రత్యేకతలు ఇవే

ఐఎన్ఎస్ సంశోధక్‌ను సమాచారాన్ని సేకరించే ఒక సముద్రపు ల్యాబ్ అని చెప్పవచ్చు. నేవీ చేపట్టిన 'సర్వే వెసల్ లార్జ్' ప్లాన్‌లో భాగంగా తయారు చేసిన నాలుగో, చివరి నౌక ఇది. దీనిని 'నేవీ వార్‌షిప్ డిజైన్ బ్యూరో' డిజైన్ చేయగా, కోల్‌కతాలోని జీఆర్ఎస్ఈ సంస్థ నిర్మించింది. క్షిపణులు, బాంబులు మోసుకెళ్లే యుద్ధనౌకల్లా కాకుండా, ఈ సంశోధక్ నౌక సమాచారాన్ని సేకరిస్తుంది. సముద్రపు అడుగు భాగాన్ని మ్యాపింగ్ చేయడం, ఓడలు ప్రయాణించడానికి సురక్షితమైన మార్గాలను కనుగొనడం, సముద్రపు డేటాను సేకరించడం, నావికాదళ ఆపరేషన్లకు అవసరమైన కచ్చితమైన సమాచారాన్ని అందించడం దీని ప్రధాన విధులు.

### ఈ సర్వే నౌకల ప్రాధాన్యత ఏమిటి?

ఆధునిక నావికా యుద్ధాలు సముద్రం లోపల ఉండే కచ్చితమైన సమాచారంపైనే ఆధారపడి ఉంటాయి. జలాంతర్గాములు, యుద్ధనౌకలు, క్షిపణి వ్యవస్థలు సరిగ్గా పనిచేయాలంటే సముద్రం అడుగు భాగం ఎలా ఉంది? నీటి లోతు ఎంత ప్రవాహాలు ఎలా ఉన్నాయి? లోపల ఏవైనా అడ్డంకులు ఉన్నాయా? మొదలైన వివరాలు చాలా అవసరం. అందుకే భారత నౌకాదళం ఐఎన్ఎస్? సంశోధక్? లాంటి సర్వే నౌకలను తన అమ్ములపొదిలో చేర్చుకుంది. అయితే ఇవి నావికాదళ కమాండర్లకు మాత్రమే కాకుండా, సాధారణ వ్యాపార ఓడలకు, రేవుల(పోర్టుల)కు కూడా ఎంతో ఉపయోగపడతాయి. సింపుల్‌గా చెప్పాలంటే, యుద్ధం వస్తే, మన యుద్ధనౌకలు సముద్రంలో సురక్షితంగా తిరగడానికి, ఎదురుదాడి చేయడానికి అవసరమైన సమాచారాన్ని ఇది ఇస్తుంది. అలాగే, సముద్రంలో తుపానులు వంటి విపత్తులు వచ్చినప్పుడు సహాయ చర్యల ప్లానింగ్?కు ఇవి ఉపయోగపడతాయి. సముద్ర శాస్త్ర పరిశోధనలకు, కొత్త పోర్టుల నిర్మాణానికి కూడా తోడ్పడతాయి. అవసరమైనప్పుడు ప్రజలకు మానవతా సాయం అందించడానికి, ప్రమాదంలో ఉన్నవారిని రక్షించడానికి (సెర్చ్ అండ్ రెస్క్యూ) కూడా దీనిని వాడవచ్చు.

### ఇదొక సముద్రంపై తేలియాడే ల్యాబ్?

ఈ ఐఎన్?ఎస్? సంశోధక్?ను సముద్రంపై తేలియాడే పరిశోధనశాల (ల్యాబ్?)గా చెప్పవచ్చు. ఇందులో అత్యాధునిక సాంకేతిక పరికరాలు ఉన్నాయి. కంప్యూటర్ డేటా సిస్టమ్స్, అటానమస్ అండర్ వాటర్ వెహికల్స్? (నీటిలోపల స్వయంచాలకంగా తిరిగే చిన్న వాహనాలు), రిమోట్?తో నడిచే పరికరాలు, సముద్రపు అడుగు భాగాన్ని స్కాన్ చేసే సోనార్ సిస్టమ్స్ ఉన్నాయి. ఈ నౌక తీరప్రాంతాలతోపాటు, చాలా లోతైన సముద్రాల్లో కూడా మ్యాపింగ్ పనులు చేయగలదు. జలాంతర్గాముల ప్రయాణానికి, నేవీ ప్లాన్‌లకు ఉపయోగపడే పర్యావరణ సమాచారాన్ని కూడా ఇది సేకరిస్తుంది. ఈ ఐఎన్ఎస్ సంశోధక్ నౌక సుమారు 110 మీటర్ల పొడవు ఉంటుంది. ఇది 3,400 టన్నుల బరువు మోయగలుగుతుంది. గంటకు 33 కి.మీ వేగంతో ప్రయాణిస్తుంది. ఇది రెండు ఇంజిన్లతో నడుస్తుంది. చాలా రోజుల పాటు సముద్రంలోనే ఉంటూ తన సర్వే పనులను చూసుకోగలుగుతుంది.

# పాత చిరునామాలోనే ఎన్యూమరేషన్ ఫారం

-మొదటిపేజీ తరువాయి

మ్యాపింగ్ జరిగిన 89 లక్షల మంది ఓట్లలో 11 రకాల లోపాలను గుర్తించామన్నారు. వీరికి నోటీసులు ఇవ్వాలా? లేదా? అనేది ఈఆర్వోలు పరిశీలించి నిర్ణయం తీసుకుంటారని, నోటీసులు వచ్చిన వారు ఐడీ కార్డును చూపించాల్సి ఉంటుందని తెలిపారు.

**ఎస్ఐఆర్ షెడ్యూల్ ప్రకారమే**

రాష్ట్రంలో 3.38 కోట్ల మంది ఓటర్లకు సంబంధించి వారి పేరు, ఫొటో వంటి వివరాలతో ఎన్యూమరేషన్ పత్రాల ప్రింటింగ్ వంటి ఏర్పాట్లు జరుగుతున్నాయని, సర్వే ప్రారంభమైన తర్వాత బీఎల్‌వో ఇంటింటికీ వచ్చి ఓటర్లకు ఆ పత్రాలను రెండు జతలు అందిస్తారని ఎన్నికల సంఘం అధికారులు తెలిపారు. ఆ పత్రాన్ని ఎలా నింపాలో వివరిస్తారని, అందులో ఒకటి బీఎల్‌వో తీసుకుని, మరొకటి ఓటరుకు రసీదుగా అందిస్తారన్నారు. ఓటరుకు నోటీసు వస్తే కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించిన 11 గుర్తింపు కార్డుల్లో ఏదో ఒకటి చూపించాల్సిన అవసరం ఉంటుందని స్పష్టం చేశారు. ప్రభుత్వ గుర్తింపు ఉన్న మరికొన్ని పత్రాలను కూడా పరిశీలించే అవకాశం ఉందని, ఓటరు జాబితాలోని చిరునామా ఎక్కడ ఉంటే అక్కడే ఎన్యూమరేషన్ పత్రం అందిస్తారని తెలిపారు. ప్రస్తుతం ఉన్న చిరునామాలో ఓటరుగా నమోదు లేకపోతే అక్కడ మాత్రం ధ్రువీకరణ పత్రం ఇవ్వరని చెప్పారు. ఆన్‌లైన్‌లో కూడా పత్రాన్ని నింపవచ్చన్న ఎన్నికల సంఘం అధికారులు, పాత చిరునామాలో ఓటు వద్దనుకుంటే అక్కడ ఫారం నింపకపోతే ఓటు దానంతటదే తొలగిపోతుందన్నారు. తర్వాత ప్రస్తుతం ఉన్న చిరునామాలో ఫారం-6 ద్వారా కొత్త ఓటరుగా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. లేదా పాత చిరునామా నుంచి కొత్త అడ్రస్‌కు ఓటు మార్చుకోవాలనుకుంటే ఫారం-8 ద్వారా మార్చుకోవచ్చని చెప్పారు. రాష్ట్ర ఎన్నికల సంఘం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించినా ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ మాత్రం షెడ్యూల్ ప్రకారమే కొనసాగుతుందని అన్నారు. సర్వే సమయంలో ఎన్యూమరేషన్ పత్రాలు రాకపోతే స్థానిక బీఎల్‌వో, సూపర్‌వైజర్, ఈఆర్వోల దృష్టికి తీసుకెళ్లాలని చెప్పారు. లేకపోతే 1950 టోల్‌ఫ్రీ నంబరుకు కూడా ఫోన్



చేయవచ్చని విలేకరులు అడిగిన పలు సందేహాలకు సీఈవో సుదర్శన్‌రెడ్డి స్పష్టత ఇచ్చారు.

ఎస్ఐఆర్ ప్రారంభం కాకముందే పేర్లు తొలగింపు? : రాష్ట్రంలో ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) సర్వే మొదలు కాకముందే ఓట్ల తొలగింపు ప్రక్రియ ప్రారంభమైనట్లు విశ్వసనీయ సమాచారం. ఇక్కడ మొత్తం 3.38 కోట్ల మంది ఓటర్లు ఉండగా, ఇప్పటికే 5 లక్షల డూప్లికేట్ ఓటర్లను తొలగించినట్లు తెలుస్తోంది. ఒక వ్యక్తికి దేశంలో ఒకటి కంటే ఎక్కువ చోట్ల ఓట్లు ఉండటాన్ని ఎన్నికల సంఘం రూపొందించిన డెమోగ్రఫీ సిమిలర్ ఎంట్రీస్ సాఫ్ట్‌వేర్ గుర్తించి ఆటోమేటిక్?గా తొలగిస్తుంది. ఇప్పుడు రాష్ట్ర పరిధిలో ఉన్న డూప్లికేట్ ఓట్లను ఈ సాఫ్ట్‌వేర్ ద్వారా గుర్తించి తొలగించినట్లు అర్థమవుతుంది. అదే విధంగా గతంలో ఒకసారి ఓటు వేసి తర్వాత మరోచోటుకు వెళ్లి ఇంకో ఓటు వేసిన వారు కూడా ఈ జాబితాలో ఉన్నట్లు సమాచారం.

**రాష్ట్రంలో సుమారు 30 లక్షల ఓటర్లపై ప్రభావం**

ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రారంభమైన తర్వాత రాష్ట్రంలో సుమారు 30 లక్షల మంది ఓటర్లపై ప్రభావం చూపనున్నట్లు స్పష్టమవుతుంది. ప్రస్తుతం ఉన్న ఓటర్లను 2002 ఓటర్ల జాబితాతో ర్యాండమ్ మ్యాపింగ్ చేయగా, రాష్ట్రంలో సుమారు 30 లక్షల మంది ఓటర్లు వివిధ కారణాలతో తొలగిపోయే అవకాశాలు ఉన్నట్లు అధికారులు ప్రాథమిక అంచనాకు వచ్చినట్లు తెలిసింది.

ప్రధానంగా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్? పరిధిలోనే సుమారు 15 లక్షలమంది ఓటర్లపై ప్రభావం ఉండనున్నట్లు సమాచారం. ఎన్నికల అధికారులు నిర్వహించిన మ్యాపింగ్‌లో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో చాలా మంది ఓటర్లు స్థానికంగా లేకపోవడం, ఇతర ప్రాంతాల్లోనూ ఓట్లు ఉండటం వంటి అంశాలను అధికంగా గుర్తించారు. రాష్ట్రంలో 3.38 కోట్ల ఓటర్లలో 2.38 కోట్ల మందికి మ్యాపింగ్ ప్రక్రియ చేపట్టారు. ఇందులో 89 లక్షల ఓటర్లలో 11 రకాల లోపాలను గుర్తించారు. ఎన్యూమరేషన్ పత్రాలు నింపితే పరిశీలించి సమన్లు అందిస్తారు. అప్పుడు వారు కావాల్సిన ధ్రువపత్రాలు చూపించాల్సిన అవసరం ఉంటుంది. చూపించలేకపోతే ఆ ఓటును కచ్చితంగా తీసేస్తారు.

# హై సెక్యూరిటీ జోన్‌లలో స్పై కెమెరాలు



**ఛండీఘడ్ :** అమృత్‌సర్‌లోని అత్యంత భద్రతా ప్రాంతాల్లో రహస్యంగా అమర్చిన కెమెరాలు గుర్తించబడ్డాయి. ఈ ప్రాంతాలు సైనిక ఉన్నతాధికారులు తిరిగే ప్రదేశాలు. కెమెరాలు మూడు నెలలుగా పనిచేస్తున్నాయని తెలిసింది. ఇవి సౌరశక్తి (సోలార్ పవర్)తో నడిచే సీసీటీవీ కెమెరాలు. అమృత్‌సర్ నగరం మొత్తాన్ని కవర్ చేసేలా అమర్చబడ్డాయి. ఈ కెమెరాలు రహస్యంగా ఉండేలా డిజైన్ చేయబడ్డాయి, కాబట్టి వాటిని సాధారణంగా గుర్తించడం కష్టం. శత్రువల చేతికి డేటా.. ఈ కెమెరాలు సిమ్ కార్డుల సాయంతో రికార్డ్ చేసిన దృశ్యాలను నేరుగా పాకిస్తాన్, కెనడాకు పంపుతున్నాయి. ముఖ్యంగా, భారత సైన్యం యొక్క ఎక్స్ కార్ప్స్, హెడ్‌క్వార్టర్స్, సైనిక హౌసింగ్ కాలనీలు, ఎయిర్‌ఫోర్స్ స్టేషన్, విమానాశ్రయం వంటి సున్నితమైన ప్రాంతాలను లైవ్‌గా నిఘా వేస్తున్నాయి. పాకిస్తాన్‌కు చెందిన ఉగ్రవాద సంస్థలు ఈ దృశ్యాలను నేరుగా చూస్తున్నట్లు సమాచారం వెల్లడైంది. సోలార్ పవర్ వల్ల కెమెరాలు రాత్రింబగళ్లు పనిచేయగలిగాయి, సిమ్ కార్డులు దూర ప్రాంతాలకు డేటా పంపడానికి సహాయపడ్డాయి. ఇద్దరి అరెస్టు.. ఈ వ్యవహారంలో ఇద్దరు వ్యక్తులను అమృత్‌సర్ పోలీసులు ఇటీవల అరెస్టు చేశారు. వారి సహాయంతో కెమెరాలు అమర్చినట్లు, డేటా ప్రసారం చేసినట్లు తేలింది. పోలీసులు ఈ కెమెరాలు ఎలా అమర్చబడ్డాయి, ఎవరి సహాయంతో అనే విషయాలపై విస్తృతంగా విచారణ చేస్తున్నారు. ఈ అరెస్టులు ఈ వ్యవహారాన్ని మరింత లోతుగా పరిశీలించడానికి సహాయపడ్డాయి. ఎలా గుర్తించారు.. ఈ రహస్య కెమెరాలు భద్రతా దళాలు నిర్వహించిన రొటీన్ నిఘా పర్యటనలో గుర్తించబడ్డాయి. సాధారణంగా ఇలాంటి ప్రాంతాల్లో అదనపు పరికరాలు ఉన్నాయేమో అని తనిఖీ చేస్తుంటారు. ఈ కెమెరాలు చిన్నవిగా, రహస్యంగా ఉండటం వల్ల మొదట్లో గుర్తించడం కష్టం అయింది. కానీ సాంకేతిక పరిశీలనలో వాటి ఉనికి బయటపడింది. భద్రతకు సవాల్.. ఈ సంఘటన జాతీయ భద్రతపై తీవ్రమైన సవాల్‌గా మారింది. సైనిక ఉన్నతాధికారుల కదలికలు, ముఖ్యమైన సంస్థలు, విమానాశ్రయం వంటి సున్నితమైన ప్రాంతాలపై రహస్య నిఘా ఏర్పాటు చేయడం అనేది సాధారణ నేరం కాదు. ఇది విదేశీ శక్తులు లేదా ఉగ్రవాద సంస్థలు భారతదేశంలో ఎలా కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయో చూపిస్తుంది. సోలార్ పవర్, సిమ్ కార్డుల ఉపయోగం ఈ కెమెరాలను గుర్తించడం కష్టతరం చేసింది. దృశ్యాలు నేరుగా పాకిస్తాన్, కెనడాకు వెళ్లడం అంతర్జాతీయ కోణాన్ని కూడా సూచిస్తుంది.

ఇది భారతదేశం యొక్క భద్రతా వ్యవస్థలో లోపాలను బయటపెట్టింది. అయితే, ఈ సంఘటన నుంచి ముఖ్యమైన పాఠం ఏమిటంటే భద్రతా ప్రాంతాల్లో నిరంతర నిఘా, సాంకేతిక పర్యవేక్షణ అవసరం. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు, సాంకేతిక సామర్థ్యాలు మెరుగుపరచడం, అంతర్జాతీయ సహకారం పెంచడం, స్థానిక స్థాయిలో అప్రమత్తత పెంచడం అవసరం

## 50 మంది కళాకారులతో అంతర్జాతీయ సంగీత దినోత్సవ వేడుకలు

**సంగీత సిస్టర్స్ సంగీత కళ, రాజ్యలక్ష్మి**

అంతర్జాతీయ సంగీత దినోత్సవాన్ని పురస్కరించుకుని సంగీత సిస్టర్స్ సంగీత కళ, రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో శ్రీ కోదండ పాణి సంగీత విద్యా సంస్థ, శ్రీ రాధిక మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ సంయుక్తంగా ఆదివారం ఉప్పల్ మినీ శిల్పారామంలో వైభవోపేత సంగీత కార్యక్రమాన్ని నిర్వహించాయి. సంగీత మహిమాన్వితాన్ని చాటిచెప్పే ఈ వేడుకలో దాదాపు 50 మంది కళాకారులు పాల్గొని తమ అద్భుత ప్రదర్శనలతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. కార్యక్రమంలో అన్నమాచార్య, పురందరదాస, స్వాతి తిరునాళ్, సద్గురు త్యాగరాజ స్వామి కీర్తనలను కళాకారులు ఆలపించి భారతీయ శాస్త్రీయ సంగీత వైభవాన్ని ఆవిష్కరించారు. ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన సంగీత సిస్టర్స్ సంగీత కచేరీ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. అనంతరం నిర్వహించిన మృదంగ లయవిన్యాసం సభికులను అలరించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్వరవర్షిణి గున్న రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ సంగీతం వ్యక్తిత్వ వికాసానికి, క్రమశిక్షణకు, మానసిక ప్రశాంతతకు మూలాధారమని పేర్కొన్నారు. ప్రముఖ తెలంగాణ వాగ్గేయకారుడు కిడాంబి కోదండపాణి జీవితాంతం సంగీత సేవకే అంకితమై అనేకమంది శిష్యులను తీర్చిదిద్దారని కొనియాడారు. చిన్నారులకు సంగీత విద్యను అందించడం ద్వారా వారు విద్యా రంగంతో



పాటు ఇతర రంగాల్లోనూ ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని తెలిపారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, కళాకారులకు జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు అందజేసి సత్కరించారు. సంగీతం ద్వారా భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు చేరవేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో భరతేష్, రాజేష్, గానకళ, సత్యవాణి, హారతి, శ్రీనివాస్, విద్యాసాగర్, నిహిత, కీర్తి, శిల్ప తదితరులు పాల్గొన్నారు. కళాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సూర్య బ్రో తగ్గడు వాన దేవుడు కరుణించడు

-మొదటిపేజీ తరువాయి

ఎక్కువ మండలాల్లో ఈ ఎండ తీవ్రత కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో 23 మండలాల్లో ఉష్ణోగ్రతలు 40.4 డిగ్రీల నుంచి 43.5 డిగ్రీల మధ్య నమోదయ్యాయి. అయితే ఉత్తర, దక్షిణ ద్రోణుల ప్రభావంతో నేడు రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ సూచించింది. ఇవాళ చాలా ప్రాంతాల్లో తేలిక పాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని స్పష్టం చేసింది. ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు పడే అవకాశం ఉందని తెలిపింది. రేపు రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే సూచనలున్నాయని పేర్కొంది.

**11 నుంచి కదలని నైరుతి**

నైరుతి రుతుపవనాలు ఈ నెల 8న తెలంగాణలోకి ప్రవేశించాయి. 11వ తేదీ నాటికి భద్రాచలం, హైదరాబాద్‌లోని కొన్ని ప్రాంతాల వరకూ విస్తరించాయి. అయితే ఈ నెల 11 నుంచి ఉన్నచోటే ఉన్నాయని, ముందుకు కదలడం లేదని వాతావరణ శాఖ స్పష్టం చేసింది.

**మూడు రోజుల పాటు భారీ వర్షాలు**

తూర్పు విదర్భ, కోస్తాంధ్ర, దక్షిణ ఛత్తీస్‌గఢ్ మీదుగా ఓ ద్రోణి, ఉత్తర తెలంగాణ నుంచి అరేబియా సముద్రం వరకు ఇంకొ ద్రోణి, గుజరాత్ పరిసర ప్రాంతాల్లో మరో ద్రోణి కొనసాగుతోందని వాతావరణ శాఖ వెల్లడించింది. వీటి ప్రభావంతో రాష్ట్రంలో సోమవారం నుంచి మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని పేర్కొంది. దీంతో రాష్ట్రంలోని పలు జిల్లాలకు పసుపు రంగు హెచ్చరికలు జారీ చేసింది. కొన్ని జిల్లాల్లో ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని స్పష్టం చేసింది.

**ఈ జిల్లాల్లో భారీ వర్ష సూచన :**

సోమవారం : కుమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్, జయశంకర్ భూపాలపల్లి, మెదక్, ఆదిలాబాద్, మంచిర్యాల, నిజామాబాద్, ములుగు, కామారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.

**మంగళవారం :** కుమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్, జగిత్యాల, ఆదిలాబాద్, మంచిర్యాల, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది.

**బుధవారం :** కుమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్, ఆదిలాబాద్, మంచిర్యాల, జగిత్యాల, నల్గొండ, మహబూబాబాద్, వికారాబాద్, నిజామాబాద్, ఖమ్మం, సూర్యాపేట, వరంగల్, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల్లో భారీ వర్షం కురవనుంది.

## వీబీ జీ రామ్ జీ చట్టాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలి



-మొదటిపేజీ తరువాయి

గ్రామీణ పేదలకు కల్పించిన హక్కులను క్రమంగా నిర్వీర్యం చేసి, రాష్ట్రాల అధికారాలను హరించేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రపూరితంగా ఈ కొత్త చట్టాన్ని తీసుకువస్తోందని ఆయన ఆరోపించారు. “ఉపాధి హామీ చట్టం కేవలం ఒక పథకం కాదు.. అది గ్రామీణ భారతదేశానికి ఆర్థిక భరోసా కల్పించిన సామాజిక విప్లవం. అలాంటి చట్టాన్ని బలహీనపరచడం అంటే రైతులు, కూలీలు, మహిళలు, స్వయం సహాయక సంఘాల సభ్యుల జీవితాలతో ఆటలాడటమే” అని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ ప్రతిపాదిత చట్టం ద్వారా రాష్ట్రాల పాత్రను తగ్గించి, అన్ని అధికారాలను ఢిల్లీ చేతుల్లో కేంద్రీకరించాలనే ప్రయత్నం జరుగుతోందని ఆయన విమర్శించారు. గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాల రూపకల్పన, అమలు, పర్యవేక్షణలో రాష్ట్రాలకు ఉన్న స్వేచ్ఛను హరించడం సహకార సమాఖ్య స్ఫూర్తికి పూర్తిగా విరుద్ధమన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరులో నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని మంత్రి తీవ్రంగా ఖండించారు.

## ఒలింపిక్సే లక్ష్యంగా తెలంగాణలో ‘స్పోర్ట్స్ యూనివర్సిటీ’



**హైదరాబాద్:** గ్రామీణ ప్రాంతాల్లో సరైన అవకాశాలు లేక మరుగున పడిపోతున్న ప్రతిభాపాటవాలను వెలికితీసి, వారికి సరైన శిక్షణనిచ్చి ప్రపంచానికి పరిచయం చేయడమే మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. భవిష్యత్తులో ఒలింపిక్స్ బరిలో తెలంగాణ క్రీడాకారులు పతకాలు సాధించేలా, అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన సరికొత్త ‘స్పోర్ట్స్ యూనివర్సిటీ’ని త్వరలోనే ఏర్పాటు చేయబోతున్నాం” అని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రకటించారు. ఉప్పల్ స్టేడియం వేదికగా అత్యంత వైభవంగా ప్రారంభమైన ‘టీజీ 20 క్రికెట్ లీగ్’ మెగా టోర్నమెంట్‌కు డిప్యూటీ సీఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి, క్రీడాకారుల ఉజ్వల భవిష్యత్తుకు ఈ లీగ్ ఒక బలమైన పునాది కాబోతోందని ఆశాభావం వ్యక్తం చేశారు. ”గతంలో క్రికెట్ అంటే కేవలం నగరాలకే పరిమితమనే భావన ఉండేది. కానీ, ఆ పరిస్థితులను మారుస్తూ మొదటిసారిగా మా ప్రభుత్వం ప్రతి జిల్లా నుంచి క్రీడాకారుల నైపుణ్యాన్ని గుర్తించింది. జిల్లాల వారీగా జట్లను (టీమ్‌లను) ఎంపిక చేసి గ్రామీణ యువతకు ఈ మెగా వేదికను కల్పించాం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం క్రీడలను పెద్దపీట వేస్తూ, క్రీడాకారులను ప్రోత్సహించేందుకు కట్టుబడి ఉంది” అని భట్టి విక్రమార్క తెలిపారు. గతంలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఫుట్‌బాల్ స్టార్ ‘మెస్సి’ ఆడిన ఈ ఉప్పల్ స్టేడియం సాక్షిగా.. హైదరాబాద్ నగరంలో ప్రపంచ స్థాయి వసతులు, అన్ని హంగులతో కూడిన స్పోర్ట్స్ యూనివర్సిటీ రాబోతోందని డిప్యూటీ సీఎం వెల్లడించారు. ఒలింపిక్స్ స్థాయి శిక్షణ ఇచ్చేలా తెలంగాణలో ఒక బలమైన క్రీడా వ్యవస్థను నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. మొత్తం 21 రోజుల పాటు సాగనున్న ఈ ‘టీజీ 20 క్రికెట్’ హంగామా.. రాష్ట్రంలోని క్రీడాభిమానులకు ఒక పెద్ద పండుగ వాతావరణాన్ని తీసుకురానుంది. ఈ టోర్నీ విజయవంతం కావడానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తుందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

# ఆర్ కృష్ణయ్య రాజ్యసభ సభ్యులు, డాక్టర్ ప్రేమానందం కు శుభాకాంక్షలు తెలియజేసి సన్మానించారు.

బాధ్యత పెరిగింది కాబట్టి ఇంకా చురుకుగా సోషల్ వర్క్ చేయాలి అన్నారు ఆర్ కృష్ణయ్య.

తెలుగు జ్యోతి న్యూస్ జూన్ 21 సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్.

సంగారెడ్డి జిల్లా, తేదీ 21 జూన్ రోజున జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణానికి ఆర్ కృష్ణయ్య రాజ్యసభ సభ్యులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఈరోజు రావడం జరిగింది. ఈమధ్య డాక్టరేట్ అవార్డు గ్రహీత పొందిన, డీ ప్రేమానందం కు శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సత్కరించారు. వారు మాట్లాడుతూ ఇప్పటివరకు విద్యార్థి దశ నుంచి సోషల్ యాక్టివిటీస్ లో పాల్గొన్న సందర్భంగా (ఏసియ వేదిక్ ఇంటర్నేషనల్ కల్చర్ అండ్ రీసర్చ్ స్ఫూర్తి అకాడమీ) వారు మీరు చేసిన సామాజిక సేవలు, సమ సమాజ నిర్మాణం కోసం, తెలంగాణ ఉద్యమం కోసం, విద్యార్థినీ విద్యార్థుల సమస్యలపై, పేద మధ్యతరగతి తరగతి ప్రజల కోసం, రైతుల సమస్యలపై, ఉద్యమాలు చేస్తూ , వారి సంక్షేమం అభివృద్ధి కోసం ప్రభుత్వ అధికారుల దృష్టికి ,ప్రజా ప్రతినిధుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లి పరిష్కరించ దానికి చురుకుగా పాల్గొన్నందుకు , ఈ మధ్యకాలంలో, డాక్టర్ రమేష్ ఏసియా వేదిక్ ఇంటర్నేషనల్ కల్చర్ అండ్ రీసర్చ్ స్ఫూర్తి అకాడమీ చైర్మన్, వారి ప్రతినిధి బృందం మిమ్మల్ని గుర్తించి హైదరాబాద్ లో గౌరవ డాక్టరేట్ ను అందించారు. కావున మీరు సోషల్ యాక్టివిటీస్ లో ముందుండి ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనార్టీ ప్రజల సమస్యలపై, రైతులు మరియు విద్యార్థుల సమస్యలపై ఉద్యమాలు నిర్వహించి, న్యాయం చేసే వరకు పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. డాక్టర్ డీ ప్రేమానందం మాట్లాడుతూ, నేను విద్యార్థి దశ నుంచి సామాజిక కార్యకర్తగా చేసిన వివిధ సామాజిక కార్యక్రమాలను చేపట్టాను, నేను చేసిన సేవలను గుర్తించి నాకు గౌరవ డాక్టరేట్ ఇచ్చిన డాక్టర్ ఆకుల రమేష్, ఆ సంస్థ ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

ఈరోజు ఆర్ కృష్ణయ్య రాజ్యసభ సభ్యులు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, వారు విద్యార్థి దశ నుంచే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థుల కోసం ఉద్యోగుల కోసం,, వారికి రావలసిన రిజర్వేషన్ల కోసం, వారి సంక్షేమం అభివృద్ధి కోసం,నిరంతరం పోరాటం చేశారు. వారి ఆశయాలకు సిద్ధాంతంలో కట్టుబడి పని చేస్తాను అన్నారు. వారు ఈరోజు నాకు సన్మానం చేసి శు భాకాంక్షలు తెలియజేసినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అన్నారు.

ఈరోజు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభు గౌడ్, తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం యువజన ప్రధాన కార్యదర్శి సిరిగిరి కృష్ణమూర్తి యాదవ్, బీసీ సంక్షేమ సంఘం నాయకులు రాజు యాదవ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు గోకుల్ కృష్ణ యాదవ్,








గుండు శ్రీధర్ వంశీ, బీసీ సంక్షేమ సంఘం నాయకులు. ఎం కిష్టయ్య దళిత నాయకులు, తదితరులు శు భాకాంక్షలు తెలియజేసి సత్కరించారు.

# ప్రపంచ యోగ, ఫాదర్స్ డే సందర్భంగా లక్ష్మీస్ ఎంపీరియాలో ఘనంగా 5కే రన్







ఆరోగ్యం, ఫిట్‌నెస్, పర్యావరణ పరిరక్షణపై అవగాహన

వర్షాన్ని లెక్కచేయకుండా భారీగా పాల్గొన్న కమ్యూనిటీ సభ్యులు

తెలుగుజ్యోతి మియాపూర్, జూన్ 21:

ప్రపంచ యోగ దినోత్సవం మరియు ఫాదర్స్ డే సందర్భంగా మియాపూర్‌లోని లక్ష్మీస్ ఎంపీరియా కమ్యూనిటీ ఆధ్వర్యంలో 5కే రన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లక్ష్మీస్ ఎంపీరియా ప్రెసిడెంట్ శ్రీను ముప్పరాజు ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ కార్పొరేటర్ శ్రీకాంత్ హాజరై జెండా ఊపి 5కే రన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని అన్నారు. సమాజంలో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. ఆరోగ్యం, ఫిట్‌నెస్ మరియు పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచాలనే లక్ష్యంతో నిర్వహించిన ఈ 5కే రన్‌లో చిన్నారులు, యువత, మహిళలు, వృద్ధులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వర్షపు వాతావరణం ఉన్నప్పటికీ పాల్గొన్నవారు ఉత్సాహంగా పరుగెత్తి ఆరోగ్యకరమైన జీవన విధానానికి తమ మద్దతును తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ప్లాటినమ్ స్కూల్స్ (మయూరి నగర్), కాల్షియం హాస్పిటల్ (హైదర్‌నగర్), యాక్సిస్ బ్యాంక్ (జేపీ నగర్ శాఖ), ఎస్‌బీఐ (మయూరి నగర్), శ్రీకార జూనియర్ కాలేజ్ అండ్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ (మియాపూర్), లక్ష్మీ ఇన్‌ఫ్రా, క్యాస్కేడ్స్ ది నియోపోలిస్ (కోకాపేట్) సంస్థలు స్పాన్సర్లుగా సహకరించి కార్యక్రమం విజయవంతానికి తోడ్పడ్డాయి.

# అంతర్జాతీయ యోగ దినోత్సవం వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే “రవి అన్న “

యోగ ఆరోగ్యవంతమైన జీవనానికి మార్గదర్శి..

తెలుగు జ్యోతి న్యూస్ ఆమదలవలస నియోజకవర్గం :

12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆమదాలవలస పట్టణం జూనియర్ కళాశాల ప్రాంగణంలో యోగా డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమదాలవలస శాసనసభ్యులు, రాష్ట్ర పియుసి చైర్మన్ కూన రవికుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, యువత,మహిళలు, ప్రజలు తో కలిసి యోగా ఆసనాలు నిర్వహించిన కూన రవికుమార్ . మాట్లాడుతూ యోగా మన జీవనశైలిలో భాగం కావాలని సూచించారు. శారీరక ఆరోగ్యం, మానసిక ప్రశాంతత, క్రమశిక్షణకు యోగా ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. యోగా భారతదేశం ప్రపంచానికి అందించిన అపూర్వమైన వరమని అన్నారు. శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్య పరిరక్షణలో యోగా కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. నేటి ఒత్తిడితో కూడిన జీవన విధానంలో ప్రతి ఒక్కరూ యోగాను తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. ఈ యోగా విధానం ద్వారా ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, మానసిక సామర్థ్యాలు పెరుగుతాయని తెలిపారు. అనంతరం పలు యోగాసనాలను ప్రదర్శించి వాటి ఆరోగ్య ప్రయోజనాలను వివరించారు. యోగా ద్వారా శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత, ఒత్తిడి నియంత్రణ సాధ్యమవుతాయని చెప్పారు. ప్రతి వయస్సు వారు క్రమం తప్పకుండా యోగా సాధన చేయడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చుకోవచ్చని సూచించారు. యువతలో ఆరోగ్య చైతన్యం పెంపొందించడంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం







వంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి అధ్యక్షులు మొదలవలస రమేష్, మున్సిపల్ కమిషనర్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, యోగా శిక్షకులు, పార్టీ నాయకులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# యోగతో ఆరోగ్యం -- విద్యార్థుల్లో చైతన్యం కొత్తూరు లిటిల్ ఏంజెల్స్ హైస్కూల్‌లో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

లిటిల్ ఏంజెల్స్ హైస్కూల్ ప్రిన్సిపాల్ కడెంపల్లి పార్వతి శ్రీనివాస్ గౌడ్

తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 21

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని కొత్తూరు లిటిల్ ఏంజెల్స్ హైస్కూల్‌లో శనివారం విద్యార్థులు ఉత్సాహంగా యోగా కార్యక్రమాలను నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపల్ కడెంపల్లి పార్వతి, శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు వివిధ యోగా ఆసనాలను ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ, యోగా శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని, ప్రతి విద్యార్థి నిత్య జీవితంలో యోగాను భాగంగా చేసుకోవాలని సూచించారు. యోగా ద్వారా ఏకాగ్రత, క్రమశిక్షణ పెంపొందడంతో పాటు ఆరోగ్యవంతమైన జీవనం సాధ్యమవుతుందని తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని యోగా ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన పాఠశాల యాజమాన్యాన్ని పలువురు అభినందించారు.





## నిరుపేద చిన్నారి విద్యకు అండగా నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు నాగరాజ్ సేవాభావానికి ప్రశంసలు





పటాన్చెరు జూన్ 21 తెలుగు జ్యోతి రిపోర్టర్ మన్నే ప్రసాద్

గండిగూడ గ్రామ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి అలివేణి గారి చొరవతో ఒక నిరుపేద అనాథ చిన్నారి విద్యాభవిష్యత్తుకు కొత్త వెలుగు ప్రసరించింది. గురుకుల విద్యాలయంలో ఆ చిన్నారికి సీటు వచ్చినప్పటికీ, కుల ధ్రువీకరణ పత్రం లేకపోవడంతో అడ్మిషన్ ప్రక్రియ నిలిచిపోయింది. ఈ విషయాన్ని గుర్తించిన శ్రీమతి అలివేణి గారు కిష్టారెడ్డిపేట్ నాయి బ్రాహ్మణ సేవా సంఘాన్ని సంప్రదించి సమస్యను వివరించారు. విషయం తెలుసుకున్న సంఘం అధ్యక్షుడు నాగరాజ్ వెంటనే స్పందించి, చిన్నారి చదువు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆగిపోకూడదనే ఉద్దేశంతో సంఘ సభ్యులతో చర్చించి అవసరమైన నాయి బ్రాహ్మణ సంఘం లెటర్‌ప్యాడ్‌ను అందజేయించారు. దీంతో అడ్మిషన్ ప్రక్రియ సాఫీగా కొనసాగేందుకు మార్గం సుగమమైంది. సమాజంలో నిరుపేదలు, అనాథలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అర్థం చేసుకుని వారికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఈ ఘటన మరోసారి చాటిచెప్పింది. ముఖ్యంగా చిన్నారి విద్య కోసం వెంటనే స్పందించి సహకారం అందించిన శ్రీమతి అలివేణి గారి సేవాభావాన్ని స్థానికులు, విద్యావేత్తలు అభినందించారు. ఈ సందర్భంగా నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు నాగరాజ్ మాట్లాడుతూ, “విద్య కోసం తపించే ప్రతి నిరుపేద, అనాథ చిన్నారికి మా సంఘం ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. అవకాశాల లేమితో ఏ విద్యార్థి చదువు ఆగిపోకూడదు. అవసరమైన ప్రతి కుటుంబానికి, ప్రతి విద్యార్థికి మా వంతు సహాయం అందించేందుకు నాయి బ్రాహ్మణ సేవా సంఘం సిద్ధంగా ఉంటుంది. సమాజ సేవే మా లక్ష్యం. భవిష్యత్తులో కూడా విద్య, ఉపాధి, సామాజిక సంక్షేమ కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపడతాం” అని తెలిపారు. ఒక చిన్న లెటర్‌ప్యాడ్ రూపంలో అందించిన సహాయం నేడు ఓ చిన్నారి భవిష్యత్తుకు బాటలు వేసింది. మానవత్వం, సేవాభావం, విద్య పట్ల బాధ్యత కలిసొస్తే ఎన్నో జీవితాల్లో వెలుగులు నింపవచ్చని కిష్టారెడ్డిపేట్ నాయి బ్రాహ్మణ సేవా సంఘం, ముఖ్యంగా అధ్యక్షుడు నాగరాజ్ చూపించిన చొరవ మరోసారి నిరూపించింది.

## జేపీ నగర్, మియాపూర్‌లో శ్రీ సాయి నేచురల్ ఫుడ్స్ ఘన ప్రారంభోత్సవం.. పాల్గొన్న యలమంచి ఉదయ్ కిరణ్ ..



తెలుగుజ్యోతి, మియాపూర్ జూన్ 21:

మియాపూర్ జేపీ నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ సాయి నేచురల్ ఫుడ్స్ సంస్థ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సంస్థ యాజమాన్యం ఆహ్వానం మేరకు యలమంచి ఉదయ్ కిరణ్ ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు, మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి యలమంచి ఉదయ్ కిరణ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా యలమంచి ఉదయ్ కిరణ్ సంస్థను ప్రారంభించి, నూతన వ్యాపార ప్రయాణాన్ని ప్రారంభిస్తున్న యాజమాన్యానికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ప్రజలకు ఆరోగ్యకరమైన, సహజసిద్ధమైన ఆహార ఉత్పత్తులను అందించాలనే లక్ష్యంతో ముందుకు వస్తున్న శ్రీ సాయి నేచురల్ ఫుడ్స్ సంస్థ విజయవంతంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అనంతరం సంస్థ యాజమాన్యం యలమంచి ఉదయ్ కిరణ్ ని శాలువాతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలియజేసింది. ఈ కార్యక్రమంలో శివ శంకర్, శివ, వంశీ, ప్రవీణ్, రత్నాచారి, సాయి తదితరులు, పలువురు ప్రముఖులు, పెద్దలు, శ్రేయోభిలాషులు,కుటుంబ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మాచిరెడ్డి పల్లి సర్పంచ్ మోహన్ గౌడ్, జి రామ్ రెడ్డి తో కలిసి గృహప్రవేశం , మురికి కాలువల పనులకు ప్రారంభోత్సవం.

తెలుగు జ్యోతి న్యూస్ 21 జూన్ సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్.



సంగారెడ్డి జిల్లా, సదాశివపేట మండలం మాచిరెడ్డిపల్లి గ్రామంలో టీజీఐ ఐ సీ చైర్ పర్సన్ తూర్పు నిర్మల జగ్గారెడ్డి ఆదేశానుసారం, గ్రామ సర్పంచ్ మోహన్ గౌడ్ గారి చేతుల మీదుగా, సి డి సి చైర్మన్ గడిల రామ్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చాట్ల సిద్ధన్న, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఒగ్గు శ్రీనివాస్, చేతుల మీదుగా ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం మరియు సీసీ మురికి కాలువ పనులు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగులపల్లి సర్పంచ్ శివానంద గౌడ్, నిజాంపురం సర్పంచ్ తులసి సత్యనారాయణ, కంబాలపల్లి సర్పంచ్ పార్వతమ్మ బాబు, భీమ్సేనారెడ్డి, గంగన్న బసవరాజ్, గ్రామ ఉపసర్పంచ్ కిష్టమ్మ, పంచాయతీ సభ్యులు, గ్రామ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌డిపిఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆవిష్కరణ..

**రాజకీయ మార్పు, ప్రజాస్వామ్య పరిరక్షణకు నాయకుల పిలుపు..**

**తెలుగుజ్యోతి, శేరిలింగంపల్లి జూన్ 21:**

సోషల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎస్‌డిపిఐ) తెలంగాణ రాష్ట్ర కమిటీని ఆదివారం హైదరాబాద్‌లో ఘనంగా ఆవిష్కరించింది. పార్టీ స్థాపన దినోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, మద్దతుదారులు , మీడియా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.
కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్‌డిపిఐ జాతీయ ఉపాధ్యక్షులు మహమ్మద్ షఫీ పార్టీ గత 17 సంవత్సరాల పోరాట ప్రస్థానాన్ని, 18వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా పార్టీ సాధించిన విజయాలను ప్రస్తావించారు. గ్రామ, వార్డు, పంచాయతీ, మున్సిపల్ మరియు కార్పొరేషన్ స్థాయిల్లో ప్రజా సమస్యలపై పోరాడుతూ ఎస్‌డిపిఐ ఎన్నికల విజయాలను సాధించిందని పేర్కొన్నారు.దేశీయ, అంతర్జాతీయ రాజకీయ పరిణామాలపై మాట్లాడిన ఆయన, ముఖ్యంగా పాలస్తీనా అంశం మరియు ఇజ్రాయెల్‌తో భారతదేశ సంబంధాలపై ఆందోళన వ్యక్తం చేశారు. అధికార భయంతో రాజకీయ నాయకులు పార్టీలు మారడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని అన్నారు. దేశంలో ప్రజాస్వామ్య విలువలను కాపాడాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.ముస్లింలు మరియు మైనారిటీలలో భయాన్ని సృష్టించి కొన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల లబ్ధి పొందుతున్నాయని విమర్శించిన ఆయన, ఎస్‌డిపిఐ మాత్రం న్యాయం, సమానత్వం మరియు ప్రజా సమస్యల పరిష్కారాన్ని లక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తోందన్నారు. ప్రజా ఉద్యమాలు మరియు ఆందోళనల ద్వారా మార్పు తీసుకురావడమే పార్టీ లక్ష్యమని స్పష్టం చేశారు.సాహిబా మినాయ్ మాట్లాడుతూ మహిళలు రాజకీయాల్లో మరింత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మహిళల భాగస్వామ్యం లేకుండా రాజకీయ మార్పు సాధ్యం కాదని పేర్కొన్నారు. మహిళల హక్కులు, సాధికారత మరియు సమాన అవకాశాల కోసం ఎస్‌డిపిఐ కట్టుబడి ఉందని తెలిపారు.ఎస్‌డిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి రియాజ్ ఫరంగిపేటె మాట్లాడుతూ తెలంగాణ, ముఖ్యంగా హైదరాబాద్ రాజకీయాల్లో ఎస్‌డిపిఐ ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా ఎదుగుతుందని అన్నారు. తెలంగాణ రాజకీయాల్లో కేవలం నాయకుల మార్పు మాత్రమే జరిగిందని, మైనారిటీల జీవన పరిస్థితుల్లో గణనీయమైన మార్పు రాలేదని విమర్శించారు. శాసనసభ, పార్లమెంట్‌లలో మైనారిటీల ప్రాతినిధ్యం చాలా తక్కువగా





ఉందని పేర్కొంటూ ప్రజాస్వామ్య పరిరక్షణకు ఎస్‌డిపిఐ కట్టుబడి ఉందన్నారు.జాతీయ వర్కింగ్ కమిటీ సభ్యుడు మాట్లాడుతూ కొత్త తెలంగాణ రాష్ట్ర నాయకత్వానికి అభినందనలు తెలిపారు. త్వరలో మరో ఐదు రాష్ట్రాల్లో కూడా కొత్త కమిటీలను ప్రకటించనున్నట్లు వెల్లడించారు. నూతనంగా ఎన్నికైన రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ మన్సూర్ షా మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలు, ప్రజల మద్దతుతో తెలంగాణలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని చెప్పారు. జూన్ 21, 2026 తెలంగాణ రాజకీయ చరిత్రలో చిరస్మరణీయ దినంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమం, ప్రజాస్వామ్య పరిరక్షణ మరియు సంస్థాగత బలోపేతానికి సంబంధించిన పలు తీర్మానాలను ఆమోదించినట్లు తెలిపారు.నూతనంగా ప్రకటించిన ఎస్‌డిపిఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ వివరాలు
సయ్యద్ మన్సూర్ షా -- రాష్ట్ర అధ్యక్షుడు
అలీం ఖాన్ ఫలాకీ -- ఉపాధ్యక్షుడు
అఫ్ఫాన్ బిన్ అల్కోమాన్ -- ప్రధాన కార్యదర్శి
మౌలానా అబ్దుల్ సమద్ -- ప్రధాన కార్యదర్శి
మహమ్మద్ జమీలుద్దీన్ -- కార్యదర్శి
ముఫ్తీ ఇర్ఫాన్ సాబ్రీ -- కార్యదర్శి
మహమ్మద్ మునీబ్ -- ఖజాంచి
అడ్వకేట్ షేక్ మహమ్మద్ ఆబిద్ -- సభ్యుడు
ముఫ్తీ అబ్దుల్ కైఫ్ అస్రార్ -- సభ్యుడు
అబ్దుల్ అజీజ్ -- సభ్యుడు
బషీర్ కె. గద్వాల్ -- సభ్యుడు
అడ్వకేట్ నాసిర్ ఖాలిద్ -- సభ్యుడు
సాజిద్ షేక్ జతియాల్ -- సభ్యుడు
కార్యక్రమం చివరలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అఫ్ఫాన్ బిన్ అల్కోమాన్ వందన సమర్పణ చేసి, జాతీయ నాయకత్వానికి, అతిథులకు, మీడియా ప్రతినిధులకు, కార్యక్రమ విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## చేగూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఘనంగా 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు






**పాల్గొన్న గ్రామ సర్పంచ్ మంకాల శ్రీశైలం, ఎంఈఓ రాజారెడ్డి, ఉప సర్పంచ్ ఆవుల మంద శివశంకర్**

**తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 21**

నందిగామ మండల పరిధిలోని చేగూరు గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు, విద్యార్థులు, యువత పెద్ద ఎత్తున పాల్గొని యోగా ప్రాముఖ్యతను చాటిచెప్పారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ మంకాల శ్రీశైలం, ఎంఈఓ రాజారెడ్డి, నందిగామ ఉప సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షుడు ఆవుల మంద శివశంకర్, హాజరయ్యారు. యోగా శిక్షకుడు డాక్టర్ సాగర్ గౌడ్ ఆధ్వర్యంలో విద్యార్థులు, యువకులు వివిధ యోగా ఆసనాలు ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని అతిథులు పేర్కొన్నారు.కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆవుల శివశంకర్, చేగూర్ గ్రామ వార్డు సభ్యుడు గునుగుర్తి రాజశేఖర్, గ్రామ పెద్దలు, యువకులు అన్నారం రాజు, గొర్లపల్లి అంజయ్య, అరవింద్, మంగలి మహేష్, ఆవుల బుగ్గేష్, అశోక్, సురేష్, శ్రీను, నాయకుడు వెంకట్ చారి, పాఠశాల విద్యార్థులు మరియు గ్రామ యువత పాల్గొన్నారు.

## వెంకమ్మగూడలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం గ్రామ సర్పంచ్ గొర్ల పల్లి అశోక్





**తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 21**

నందిగామ మండల పరిధిలోని వెంకమ్మగూడ గ్రామంలో ప్రాథమిక పాఠశాల ఆవరణలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం ఉదయం 7 గంటల నుంచి 8 గంటల వరకు ప్రత్యేక యోగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.గ్రామ సర్పంచ్ గొర్లపల్లి అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువకులు, మహిళలు ఉత్సాహంగా పాల్గొని యోగా సాధనలు చేశారు. యోగా వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు ఒత్తిడి తగ్గి ఆరోగ్యకరమైన జీవన విధానం అలవడుతుందని సర్పంచ్ అశోక్ పేర్కొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా గ్రామ ప్రజలందరూ ప్రతిరోజూ యోగాను తమ జీవితంలో భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ వడ్డే యాదయ్య, వార్డు సభ్యులు గుండాల మనీలా రవి, మాజీ వార్డ్ నెంబర్ వడ్డే శ్రీనివాస్, గ్రామ పెద్దలు చేవెళ్ల రాజయ్య, కుమ్మరి రాజు, అంగన్వాడీ టీచర్ గ్రామ పెద్దలు, యువత, మహిళలు తదితరులు పాల్గొని యోగా ప్రాముఖ్యతను తెలియజేశారు.

## యోగాదినోత్సవ వేడుకలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డి ఎస్పీ సతీష్ రెడ్డి..

**తెలుగుజ్యోతి**
**రామచంద్రపురం, జూన్ 21:**



అంతర్జాతీయ యోగా దినోత్సవం 2026 సందర్భంగా, బీహెచ్ఈఎల్ వాకింగ్ టీం ఆధ్వర్యంలో బిహెచ్ఇఎల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యోగా దినోత్సవం వేడుకలను నిర్వహించారు, ఈ కార్యక్రమంలో డిఎస్పి సతీష్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో యోగా ప్రాముఖ్యత గురించి, లాభాల గురించి వివరించి, యోగా ఆసనాలు సాధన చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో భారతి నగర్ బిజెపి సీనియర్ నాయకులు కంజర్ల కృష్ణమూర్తి, వెంకట్ రెడ్డి ,హనుమంతరావు , పవన్ , ధీరజ్ సుబ్బారావు ,చంద్రం, చంద్రారెడ్డి, జనార్దన్ రెడ్డి, రామకృష్ణ, బసవరాజు, శ్రీనివాసరావు, బాలకృష్ణ, చంద్రశేఖర్ ,గోపాల్ రెడ్డి, సాయి వెంకట హర్ష, శ్రీధర్ రెడ్డి ,వెంకన్న, పోచయ్య, బాల నరసింహ, శేషగిరి ,శ్రీనివాస్, హేమాద్రి, సత్యనారాయణ, తదితర వాకింగ్ సభ్యులు పాల్గొన్నారు.

## అమీన్‌పూర్‌లో మొహర్రం వేడుకలు: కులమతాలకు అతీతంగా సోదరభావానికి ప్రతీక





**అమీన్‌పూర్, జూన్ 21: తెలుగు జ్యోతి రిపోర్టర్ మన్నే ప్రసాద్**

అమీన్‌పూర్‌లో మొహర్రం వేడుకలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా కొనసాగుతున్నాయి. ముఖ్యంగా ఈ వేడుకల్లో హిందూ, ముస్లిం, క్రైస్తవ సోదరులు కులమతాలకు అతీతంగా పాల్గొంటూ సామరస్యానికి చిహ్నంగా నిలుస్తున్నారు. గ్రామంలోని ప్రధాన పీర్ల చావడి వద్ద యువకులు, పెద్దలు కలిసి పంజాలు, అలమ్‌లను అలంకరిస్తూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్నారు. మహిళలు నైవేద్యాలు సమర్పించగా, చిన్నారులు కూడా సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ భక్తిశ్రద్ధలను చాటుతున్నారు.అమీన్‌పూర్‌లో దశాబ్దాలుగా కొనసాగుతున్న ఈ సంప్రదాయం మత సామరస్యానికి నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తోంది. పీర్ల చావడి పరిసరాలు రంగురంగుల వస్త్రాలు, పూలమాలలు, విద్యుత్ దీపాలతో కళకళలాడుతున్నాయి. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మొక్కులు చెల్లించుకుంటున్నారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, “కర్బలా వీరుడు ఇమామ్ హుస్సేన్ చేసిన త్యాగం మానవాళికి ఆదర్శం. ఆయన సందేశం న్యాయం, ధర్మం, మానవత్వానికి ప్రతీక. అందుకే కులమత భేదాలు లేకుండా అందరం కలిసి మొహర్రం వేడుకలను నిర్వహిస్తున్నాం” అని తెలిపారు.రాబోయే రోజుల్లో ప్రత్యేక ప్రార్థనలు, అన్నదాన కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. చివరి రోజు జరిగే పీర్ల ఊరేగింపుకు భారీ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.అమీన్‌పూర్‌లో జరుగుతున్న మొహర్రం వేడుకలు నేటి సమాజానికి ఐక్యత, సోదరభావం, మత సామరస్యానికి అద్దం పడుతున్నాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

## కృష్ణాపురం యూత్ తో తమ్మినేని చిరంజీవి నాగు పుట్టినరోజు వేడుకలు

**తెలుగు జ్యోతి న్యూస్**
**ఆమదాలవలస నియోజవర్గం:**



ఆమదాలవలస మండలంలో ఆదివారం నాడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర నాయకులు తమ్మినేని చిరంజీవి నాగ్ పుట్టినరోజు సందర్భంగా కృష్ణాపురం యూత్ మెట్ట కృష్ణ ఆధ్వర్యంలో తన కార్యాలయంలో కార్యకర్తలు, అభిమానులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

## ఎం ఈశ్వరయ్య పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన మాజీ మంత్రి హరీష్ రావు.





**ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన ఎమ్మెల్యేలు, మాణిక్యరావు సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్.**

**తెలుగు జ్యోతి న్యూస్ జూన్ 21 సంగారెడ్డి జిల్లా స్టాప్ రిపోర్టర్.**

సంగారెడ్డి జిల్లా, జహీరాబాద్ మార్కాపురం శివకుమార్ మాజీ డిసిఎంఎస్ చైర్మన్ వారి తండ్రి మార్కాపురం ఈశ్వరయ్య పరమ వధించిన నేపథ్యంలో, జహీరాబాద్ వారి నివాసంలో ఈరోజు, సిద్దిపేట శాసనసభ్యులు, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్యరావు, సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్, పట్నం మాణిక్యం ఉమ్మడి మెదక్ జిల్లా డీసీసీబీ వైస్ చైర్మన్, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మార్కాపురం ఈశ్వరయ్య పార్థీవ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తీవ్ర శోకసంద్రంలో ఉన్న శివకుమార్ ను ఓదార్చి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈశ్వరయ్య ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని ప్రసాదించాలని మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, చింతా ప్రభాకర్ ఆకాంక్షించారు. ఎం ఈశ్వరయ్య అంత్యక్రియలో పాల్గొన్న వారు జహీరాబాద్ నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతితులు, మాజీ ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న బిఆర్ఎస్ యువ నాయకులు చింత సాయినాథ్.

**తెలుగు జ్యోతి న్యూస్ జూన్ 21 సంగారెడ్డి జిల్లా స్టాఫ్ రిపోర్టర్.**

సదాశివ పేట పట్టణంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని నిర్వహించిన యోగా కార్యక్రమంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ తనయుడు చింతా సాయినాథ్, బి ఆర్ ఎస్ యువ నాయకులు పాల్గొని యోగాసనాలు వేశారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యోగ శరీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతతను కూడా అందిస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ తమ దయనందిన జీవితంలో యోగాను భాగం చేసుకోవాలని, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యోగా శిక్షకులు, యువత, ప్రజాప్రతితులు మరియు మాజీ ప్రజా ప్రతినిధులు, స్థానిక ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



# బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య.

ప్రభుత్వ పాఠశాలలు మూసివేస్తే సహించేది లేదు
ప్రభుత్వాన్ని హెచ్చరించిన ఆర్ కృష్ణయ్య.
ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనార్టీ పేద విద్యార్థులతో పాటు, అగ్రవర్ణ పేద విద్యార్థుల కోసం ఉద్యమిస్తాం.

తెలుగు జ్యోతి న్యూస్ 21 జూన్
సంగారెడ్డి జిల్లా స్టాఫ్ రిపోర్టర్.

సంగారెడ్డి జిల్లా సంగారెడ్డి పట్టణంలోని బీసీ భవన్ లో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభు గౌడ్ ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య మీడియా సమావేశం నిర్వహించారు.
ఈ సమావేశంలో ఆర్ కృష్ణయ్య రాజ్యసభ సభ్యులు మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను తగ్గిస్తాం అనడం , పేద మధ్యతరగతి విద్యార్థులను విద్యకు దూరం చేయడమే అవుతుంది అన్నారు. గత ప్రభుత్వాలు ప్రభుత్వ పాఠశాలలను పెంచుతూ పోయాయి, సీఎం రేవంత్ రెడ్డి మీరు ముఖ్యమంత్రి పదవి చేపట్టాక తెలంగాణలో ప్రభుత్వ పాఠశాలలను తగ్గిస్తా మనడం ఎంతవరకు సమంజసంమని అన్నారు. ప్రైవేటు పాఠశాలలను ప్రోత్సహించడం సమంజసం కాదన్నారు. ప్రభుత్వ పాఠశాలలను మూసి వేస్తే ప్రభుత్వ పాఠశాలలో పనిచేసిన ఉపాధ్యాయులు, అటెండర్లు, ఎలా జీవనం కొనసాగిస్తారు అన్నారు. వారి కుటుంబాలు రోడ్డున పడతాయన్నారు . ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ పేద విద్యార్థులతో పాటు అగ్రవర్ణ లో ఉన్న పేదల పరిస్థితి ఏంటి అన్నారు. తెలంగాణలో అగ్రవర్ణాల్లో ఉన్న పేద విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్నారన్నారు. మీరు ప్రభుత్వ పాఠశాలను ఎట్టి పరిస్థితుల్లో తగ్గించవద్దన్నారు. ఫీజు రియంబర్స్మెంట్ ను వెంటనే విడుదల చేయాలన్నారు. జులై ఫస్ట్ వరకు మీలో మార్పు రాకపోతే మేము పేద విద్యార్థుల తరపున పోరాటం చేస్తామన్నారు. మీ ఆలోచన మార్చుకొని పాఠశాలలను తగ్గించే ప్రయత్నాన్ని విరమించాలన్నారు . ఈ పత్రిక సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభు గౌడ్, ప్రధాన కార్యదర్శి గోకుల్ కృష్ణ యాదవ్, డాక్టర్ డీ ప్రేమానందం ఉమ్మడి మెదక్ జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీస్ మాజీ కమిషన్ డైరెక్టర్ .సిరిగిరి కృష్ణమూర్తి యాదవ్ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి, శ్రీధర్ మహేంద్ర సామాజిక కార్యకర్త ,జి వంశీ శ్రీధర్ ముదిరాజ్ నాయకులు, బీసీ సంక్షేమ సంఘం మెదక్ జిల్లా కార్యవర్గ సభ్యులు, మహిళా సోదరిమణులు, బీసీ సంక్షేమ సంఘం యువకులు, తదితరులు పాల్గొన్నారు









తాజా మాజీ కౌన్సిలర్ సోమ్లా నాయక్



టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్


ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి


కొత్తూరు మున్సిపాలిటీ తాజా మాజీ కౌన్సిలర్ మాదారం నరసింహ గౌడ్


చేగూర్ గ్రామ మాజీ సర్పంచ్ మాజీ సింగిల్ విండో చైర్మన్ మామిళ్ల సంతోషా విట్టల్,


నందిగామ మండల టిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు బంటారం సుదర్శన్ గౌడ్


మాజీ కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్


బండోనీగూడ గ్రామ సర్పంచ్ జట్ట కుమార్ కుర్మా

## యోగాతో ఆరోగ్యమే మహాభాగ్యం.. షాద్‌నగర్ నియోజకవర్గంలో శుభాకాంక్షల పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ ఎమ్మె శ్రీలత సత్యనారాయణ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కడంపల్లి శ్రీనివాస్ గౌడ్,

తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 21

12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా షాద్‌నగర్ నియోజకవర్గం వ్యాప్తంగా ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, సామాజికవేత్తలు, గ్రామాల ప్రజా ప్రతినిధులు యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆరోగ్య చైతన్యాన్ని పెంపొందించే సందేశాలను ప్రజలకు అందించారు. యోగా భారతదేశం ప్రపంచానికి అందించిన అపూర్వమైన ఆరోగ్య సంపద అని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ యోగాను నిత్య జీవితంలో భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి యోగాతో శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని పేర్కొన్నారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి యోగా కీలకమని ఆయన అభిప్రాయపడ్డారు.నియోజకవర్గంలోని కొత్తూరు, నందిగామ మండలాలు, గ్రామాల ప్రజలకు టీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, కొత్తూరు మాజీ జడ్పీటీసీ ఎమ్మె శ్రీలత సత్యనారాయణ, చేగూర్ మాజీ సింగిల్ విండో చైర్మన్ మామిళ్ల సంతోష్ విఠల్ ముదిరాజ్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నోముల పద్మారెడ్డి, బండోనీగూడ సర్పంచ్ జెట్ట కుమార్ కురుమ, మోత్కులగూడ సర్పంచ్ జెట్ట లావణ్య రమేష్, ఈదులపల్లి సర్పంచ్ బంటారం సులోచన గణేష్ గౌడ్ శుభాకాంక్షలు తెలియజేశారు.అదేవిధంగా తాజా మాజీ కౌన్సిలర్ మాదారం నరసింహ గౌడ్, కోస్గి శ్రీనివాస్, సోమ్లా నాయక్, మాజీ ఎంపీటీసీ మాదారం అనురాధ కృష్ణ గౌడ్, నందిగామ మండల టిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు బంటారం సుదర్శన్ గౌడ్, తదితరులు యోగా ద్వారా సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.ప్రస్తుత ఉరుకుల పరుగుల జీవితంలో పెరుగుతున్న ఒత్తిడి, అనారోగ్య సమస్యలకు యోగా ఉత్తమ పరిష్కారమని నాయకులు అభిప్రాయపడ్డారు. యువత, మహిళలు, ఉద్యోగులు, రైతులు, విద్యార్థులు, వృద్ధులు సహా ప్రతి ఒక్కరూ రోజువారీ జీవితంలో యోగా సాధనకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కొత్తూరు మున్సిపాలిటీలతో పాటు నందిగామ, మండలాల్లో యోగా దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షల సందడి నెలకొంది. ప్రజల్లో ఆరోగ్య చైతన్యం పెంపొందించడమే యోగా దినోత్సవం ప్రధాన లక్ష్యమని పేర్కొంటూ, “ప్రతి ఇంట్లో యోగా -- ప్రతి కుటుంబంలో ఆరోగ్యం” అనే నినాదంతో ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి అందరూ భాగస్వాములు కావాలని నాయకులు ఆకాంక్షించారు.

## కుమ్మరిగూడ రైతు రఘునందన్‌కు అండగా కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జె సుదర్శన్ గౌడ్



తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 21

కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని కుమ్మరిగూడ గ్రామంలో పశువుల మృతి ఘటన బాధాకరమని, బాధిత రైతు రఘునందన్‌కు ప్రజా ప్రభుత్వం పూర్తి స్థాయిలో అండగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జండగూడెం సుదర్శన్ గౌడ్ అన్నారు. ఆదివారం కాంగ్రెస్ నాయకులతో కలిసి ఘటన స్థలాన్ని సందర్శించిన ఆయన, రైతు రఘునందన్‌ను పరామర్శించి ధైర్యం చెప్పారు. రైతుకు చెందిన ఎనిమిది ఆవులు, ఒక దూడ మృతి చెందడం తీవ్ర విషాదకరమని పేర్కొన్నారు.ప్రాథమిక సమాచారం ప్రకారం పశువుల మేతలో యూరియా కలవడం వల్ల ఈ ఘటన జరిగి ఉండవచ్చని తెలిపారు. ఘటనపై సంబంధిత అధికారులు సమగ్ర విచారణ చేపట్టి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతు కుటుంబానికి లక్షల రూపాయల నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం తరపున తగిన సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అలాగే ఘటనకు కారణమైన వారిని గుర్తించి చట్టపరంగా కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కర్రోళ్ల సురేందర్, నాయకులు పీర్లగూడ మహేష్ గౌడ్, భరత్ గౌడ్, చిల్కమర్రి నరసింహ, డీలర్ నరసింహ, కుమ్మరి లక్ష్మయ్య, శివశంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మార్క్యాపురం ఈశ్వరయ్య పార్థీవ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు.





ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన ఎమ్మెల్యేలు మాణిక్యరావు, చింతా ప్రభాకర్.
మార్క్యాపురం శివకుమార్ మాజీ డిసిఎంఎస్ చైర్మన్ ను ఓదార్చిన ఎర్రోళ్ల శ్రీనివాస్, పట్నం మాణిక్యం, శివరాజ్ పాటిల్.

తెలుగు జ్యోతి న్యూస్ జూన్ 21 సంగారెడ్డి జిల్లా స్టాఫ్ రిపోర్టర్.

జహీరాబాద్ లో మాజీ డిసిఎంఎస్ చైర్మన్ మార్క్యాపురం శివకుమార్ వారి తండ్రి మల్కాపురం ఈశ్వరయ్య పరమవదించిన నేపథ్యంలో వారి నివాసానికి వెళ్లినా సిద్దిపేట శాసనసభ్యులు మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, స్థానిక ఎమ్మెల్యే మాణిక్ రావు, సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్, ఉమ్మడి మెదక్ జిల్లా డీసీసీబీ వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం, ఎర్రోళ్ల శ్రీనివాస్ ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి నివాళులు అర్పించారు. టీఎస్జీవో మాజీ అధ్యక్షులు దేవి ప్రసాద్, నరోత్తం ఎస్సీ కార్పొరేషన్ డెవలప్మెంట్ మాజీ చైర్మన్, బిక్షపతి మాజీ కార్పొరేషన్ చైర్మన్, శివరాజ్ పాటిల్ రాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు, వారీ తోపాటు బీఆర్ఎస్ జహీరాబాద్ నియోజకవర్గ నాయకులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొని నివాళులర్పించారు.

## షాద్ నగర్ కోర్ట్ లో ముగిసిన జాతీయ లోక్ అదాలత్ మొత్తం 2569 కేసుల పరిష్కారం



తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 21

సివిల్, క్రిమినల్, బ్యాంకు, డ్రంక్ అండ్ డ్రైవ్, ఎలక్ట్రిసిటీ మరియు పిట్టి కేసుల పరిష్కారం దిశగా సాగిన లోక్ అదాలత్ కార్యక్రమం అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి మరియు మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ స్వాతి రెడ్డి ఆదేశాలతో ప్రారంభమై ఈరోజు సాయంత్రం ముగిసింది. లోక్ అదాలత్ కార్యక్రమంలో మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎస్ స్వాతి రెడ్డి తో పాటు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కొత్త రవి, జూనియర్ సివిల్ జడ్జి మల్యాల సాహితి, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ప్రవీణ్ కుమార్ అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, పట్టణ న్యాయవాదులు, పోలీసు సిబ్బంది, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. రాజీమార్గమే రాజమార్గంగా సాగిన లోక్ అదాలత్ కార్యక్రమంలో కక్షిదారులు పాల్గొని వివిధ క్రిమినల్ మరియు సివిల్ కేసులలో రాజీ కుదుర్చుకున్నారు. లోక్ అదాలత్ కార్యక్రమంలో 230 క్రిమినల్ కేసులు పరిష్కారం కాగా, 1 బ్యాంకు కేసు, ఎలక్ట్రిసిటీ కేసులు 978, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 1355, సివిల్ తగాదాలు 5, కలిపి మొత్తం 2569 కేసులు పరిష్కరించబడ్డాయి. లోక్ అదాలత్ కార్యక్రమం సందర్భంగా కేసుల పరిష్కారానికి చొరవ చూపిన న్యాయవాదులను మరియు పోలీసులను, కోర్టు సిబ్బందిని అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి, మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎస్ స్వాతి రెడ్డి అభినందించారు.









































# యోగాతో ఆరోగ్యవంతమైన సమాజం సాధ్యం: ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 21**

12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా షాద్‌నగర్ నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. యోగా మన భారతీయ సంస్కృతికి ప్రతీకగా నిలిచి, శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించే గొప్ప సాధనమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో యోగాను భాగంగా చేసుకోవాలని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి యోగా ఎంతో దోహదపడుతుందని అన్నారు.అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నందిగామ మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, నందిగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దేపల్లె కుమారస్వామి గౌడ్, కొత్తూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి, కొత్తూరు మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జే సుదర్శన్ గౌడ్, గ్రామ సర్పంచులు మంకాల శ్రీశైలం, కొమ్ము కృష్ణ, బుగ్గ సాలయ్య, గొర్లపల్లి అశోక్, సట్లపల్లి గోవింద్ గౌడ్, ఉప సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు ఆవుల మంద శివ శంకర్, మాజీ సర్పంచ్ బుయ్యనీ రజినీత వీరేందర్ గౌడ్ తదితరులు ప్రజలకు యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.యోగా ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలి అలవర్చుకుని, ఒత్తిడి లేని సమాజ నిర్మాణానికి అందరూ కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ప్రజలందరూ యోగా సాధనను నిత్య జీవితంలో భాగం చేసుకుని ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు.

# అమీన్‌పూర్‌ను అమ్మేసినవారు ఎవరు ప్రజల ప్రాణాలను బలి చేసి మార్కెట్ మాఫియాకు రెడ్ కార్పెట్ పరుస్తున్న నేతలు, అధికారులపై ప్రజల ఆగ్రహం

**అమీన్‌పూర్‌లో ట్రాఫిక్ నరకం: మార్కెట్ మాఫియా ముందు అధికారులు చేతులెత్తేశారా**

**అమీన్‌పూర్, జూన్ 21: తెలుగు జ్యోతి రిపోర్టర్ మన్నే ప్రసాద్**

అమీన్‌పూర్‌లో ప్రజల జీవనం రోజురోజుకూ దుర్భరంగా మారుతోంది. ముఖ్యంగా సాయంత్రం వేళల్లో ప్రధాన రహదారులపై ఏర్పడుతున్న అక్రమ మార్కెట్లు, ఫుట్‌పాత్ ఆక్రమణలు, ట్రాఫిక్ నియంత్రణ లోపం కారణంగా వేలాది మంది స్థానికులు నరకయాతన అనుభవిస్తున్నారు.ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నప్పటికీ, ఈ పరిస్థితి వల్ల అసలు లాభం ఎవరికి చేకూరుతోంది అనే ప్రశ్న ఇప్పుడు బహిరంగ చర్చకు దారితీస్తోంది. అక్రమ వ్యాపారులకా కొందరు రాజకీయ నాయకులకా లేక అధికార యంత్రాంగంలోని కొందరికా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అంబులెన్స్ కూడా కదల్లేని పరిస్థితిశనివారం రాత్రి తీసిన దృశ్యాల్లో అమీన్‌పూర్ ప్రధాన రహదారిపై వాహనాలు కిలోమీటర్ల మేర నిలిచిపోయాయి. అత్యవసర సేవల కోసం వచ్చిన అంబులెన్స్ సైతం ట్రాఫిక్‌లో చిక్కుకోవడం స్థానికులను ఆందోళనకు గురిచేసింది.

ఒకవేళ గుండెపోటు, ప్రమాదం లేదా అత్యవసర వైద్య పరిస్థితి వస్తే బాధితుడిని ఆసుపత్రికి ఎలా తీసుకెళ్తాం. అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. రోడ్డు మొత్తం మార్కెట్‌గా మారిందిప్రధాన రహదారికి ఇరువైపులా తోపుడు బండ్లు, కూరగాయల విక్రేతలు, బట్టల దుకాణాలు, తాత్కాలిక వ్యాపారాలు విస్తరించడంతో రోడ్డు వెడల్పు సగానికి తగ్గిపోయింది. ఫుట్‌పాత్‌లు పూర్తిగా ఆక్రమించబడటంతో పాదచారులు రోడ్డు మీదే నడవాల్సి వస్తోంది.మహిళలు, వృద్ధులు, చిన్నారులు ప్రాణాలను పణంగా పెట్టి ట్రాఫిక్ మధ్యలో నడవాల్సి వస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అక్రమ మార్కెట్‌ను కొనసాగించేందుకు ఎవరి అండ ఉంది ట్రాఫిక్ సమస్య తెలిసినా అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు ప్రజల ప్రాణాల కంటే అక్రమ వ్యాపారాలకే ప్రాధాన్యత ఇస్తున్నారా. అంబులెన్స్‌లు కూడా వెళ్లలేని పరిస్థితికి బాధ్యత ఎవరిది రోడ్డు ఆక్రమణలను వెంటనే తొలగించాలి. మార్కెట్‌ను ప్రత్యేక స్థలానికి తరలించాలి. సాయంత్రం 6 నుంచి 10 గంటల వరకు ట్రాఫిక్ పోలీసులను విధుల్లో పెట్టాలి. అంబులెన్స్‌లు, స్కూల్ బస్సుల కోసం ప్రత్యేక మార్గం ఏర్పాటు చేయాలి. అక్రమ వ్యాపారాలకు సహకరిస్తున్న వారిపై విచారణ జరపాలి.“ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతాం. రోడ్లపైకి వచ్చి నిరసనలు వ్యక్తం చేస్తాం” అని స్థానిక సంక్షేమ సంఘాలు హెచ్చరిస్తున్నాయి.



అమీన్‌పూర్‌లో ప్రజల ఇబ్బందుల కంటే అక్రమ మార్కెట్‌ల లాభాలే ముఖ్యమా? జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్, ట్రాఫిక్ పోలీసులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాల్సిన అవసరం ఉంది.




# యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించిన కల్లం అంజి రెడ్డి విద్యాలయం






**విద్యార్థుల్లో ఆరోగ్య చైతన్యం, క్రమశిక్షణకు యోగా మార్గం**

**తెలుగుజ్యోతి మదీనాగూడ :21 జూన్ :**

శేరిలింగంపల్లి, మదీనాగూడలోని కల్లం అంజి రెడ్డి విద్యాలయం (సీబీఎస్ఈ)లో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. యోగా ఉపాధ్యాయురాలు డి. శైలజ మార్గదర్శకత్వంలో విద్యార్థులు వివిధ యోగా ఆసనాలు, ప్రాణాయామాలు, ధ్యాన విధానాలను అభ్యసించారు.

పాఠశాల ప్రిన్సిపాల్ డా. విజయలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి యోగా ఎంతో అవసరమని పేర్కొన్నారు. రోజువారీ జీవితంలో యోగా సాధన చేయడం ద్వారా శారీరక ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా మానసిక ప్రశాంతత, ఏకాగ్రత పెరుగుతాయని చెప్పారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే యోగా అలవాటు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమం ముగింపులో యోగాను జీవితంలో భాగం చేసుకుంటామని విద్యార్థులు సంకల్పం చేశారు. ఈ వేడుకల్లో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223